VISALAANDHRA VIJAYAWADA Phone No. 375

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డునెం A 193

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ గురువారం ఆషాఢం 19-1880 [జూలై 10-1958] * సంచిక 110

706033

'కాంగ్రెస్ ప్రజలకు దూరమైంది'

హైద్రాబాద్, జూలై 9

కాంగ్రెస్‌కు ఈనాడు ప్రజల సమర్థత లేమిటో తెలియనీ, ప్రజల ఆలోచనలకు అది దూరమైపోయిందనీ ఈ లోపాలను తొలగించుకొని పక్షంలో కాంగ్రెస్ తన లక్ష్యాలను సాధించలేదనీ కాంగ్రెస్ కార్యకర్త సభ్యురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ ప్రారంభమైన కాంగ్రెస్ మహిళా కార్యకర్తల శిక్షణా శిబిరంలో మాట్లాడుతూ అన్నారు.

శుభవార్త!

నియో మోడర్న్ లాండ్రి

కాళేశ్వరరావు రోడ్ - గవర్నరుపేట - విజయవాడ-2

దుర్గా కేఫ్ వారి త్వరలో ప్రారంభింపబడనున్నది. దక్కని వెంకటేశము గారిగి, ప్రతి గదికీ వంటా మోడలగు ప్రత్యేక సౌకర్యముల తగిగిన సింగిల్ అండ్ డబుల్ రూములు కలవు. త్వరలో ఎయిర్ కండిషనింగు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

మా దుర్గాకేఫ్‌లో కాఫీ టీ టిఫిన్ ప్రత్యేకత

M. N. A.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనుండి శ్రీ గౌతు లచ్చన్న బహిష్కరణ

పావలా సభ్యత్వంకూడా రద్దుచేయాలని రాష్ట్రకాంగ్రెసు ఆలోచన

భారత వైదేశిక నీతికి రష్యా ప్రధాని ప్రశంస

సోవియట్‌లో పర్యటిస్తున్న యువజన ప్రతినిధివర్గంతో కృశ్చేవ్ గోష్ఠి

మాస్కో, జూలై 8

స్వతంత్ర వైదేశిక నీతిని అనుసరిస్తూ, ప్రపంచశాంతి కోసం పాటుబడుచున్న భారతదేశం గుండెలపై కుంపటిపెట్టే నిమిత్తం అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్నదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ విమర్శించారు.

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న భారత యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ శ్రీ కృశ్చేవ్ చెప్పిన సంగతులను టాస్ వార్తాసంస్థ ఈరోజు ప్రకటించింది. జూలై రెండవ తేదీన యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గం వారు మాస్కోలో కృశ్చేవ్‌ను కలవనున్నారు.

"భారత దేశం అంటే అమెరికాకు ఇష్టం లేదు. కాని, భారత దేశం అంటే సోవియట్ యూనియన్‌కు గౌరవాభిమానాలు కలవు.

నేను మీకు ఒక విషయం చెప్పగలను. అయితే అది పెద్ద రహస్యమేమీ కాదనుకోండి. అందరికీ తెలిసిన విషయమే. యుద్ధం కావాలని కొందరు కత్తులకు అమెరికాలోని గుత్తాధిపత్య వర్గాలవారు సారథ్యం వహిస్తున్నారన్న సంగతిని మీరు గమనించండి.

"అంటే మేమేదో అమెరికాపై కత్తికట్టామని మీరు భావించ నక్కర్లేదు. ఏదేశ ప్రజలైనా, ఏ రాష్ట్రమైనా, అది పెద్దదైనా, చిన్నదైనా మాకు అపారమైన గౌరవం వుంది. మేము కోరుకున్నదల్లా శాంతియుత సహజీవన సూత్రాలను అనుసరించి జరపాలనే. అయితే యుద్ధశక్తులు చేస్తున్నదేమిటి? ప్రపంచ ప్రజల ప్రగాఢవాంఛయైన సుస్థిర శాంతి నెలకొనకుండా ఎలాగైనా సరే చెడగొట్టాలని ఆశక్తులు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి.

భారత వైదేశిక నీతి

భారతదేశం స్వతంత్ర వైదేశిక నీతిని అనుసరిస్తూ, అన్నిదేశాలతోనూ సహకరిస్తున్నది. శాంతికోసం కృషిచేస్తున్నది. సైనిక కూటాలలో చేరనిరాకరిస్తున్నది. అందుచే భారతదేశాన్ని మేము ప్రేమిస్తున్నాం. కాని, ఇది అమెరికాకు సహించటం లేదు. పాకిస్తాన్‌లోని కొందరు భారతదేశాన్ని చెడిరిస్తున్నారు. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అన్న వాస్తవాన్ని గుర్తించబోమని వారు అంటున్నారు..."

"తత్లోగా అమెరికా, రంగంలో ప్రత్యక్షమై, పాకిస్తాన్‌కు ఆయుధాలు, తబ్బుబాంధ్రేకుడం మొదలుపెట్టింది. పాకిస్తాన్ భారతదేశానికి ప్రమాదకరంగా పరిణమిస్తుందన్న తలంపుతోనే అమెరికా ఈ పని చేస్తున్నది. అదిఏదైనా భారత-పాక్ దేశాల మధ్య సంబంధాలను అమెరికా ఉద్రిక్తపరుస్తున్నది. భారతదేశానికి జేనిపోని కష్టనష్టాలు తెచ్చిపెట్టుతున్నది.

యుద్ధోన్మాదులను ఎదిరించవలసిన అవసరంవుంది. శాంతియుత సహజీవన సూత్రాలను పాటిస్తూ, పంచశీలాలను బలపర్చుతున్న దేశాలన్నీ తమ మధ్య స్నేహ సంబంధాలను ఇతోధికం చేసుకోవాలి. ఇదే మా విధానం" అని కృశ్చేవ్ చెప్పారు.

మెడికల్ కళాశాలలో ప్రవేశం

1900 మంది దరఖాస్తులు 1000 మందికి ఇంటర్వ్యూలు

గుంటూరు, జూలై 9

ఆంధ్ర ప్రాంతీయ వైద్య కళాశాలలు మూడింటిలోనూ ఎం. బి. బి. ఎస్. ప్రీక్లినికల్ కోర్సులకుగల మొత్తం 560 సీట్లకూ కడపటి వేటి వరకూ దాదాపు 1900 మంది దరఖాస్తులు పంపుకొన్నారనీ, ఇందులో 1000 మందిని ఇంటర్వ్యూలకు పిలిచారనీ తెలుస్తున్నది. యం. బి. బి. ఎస్. మొదటి సంవత్సరంకు గ్రూపులో ప్రతి సబ్జెక్టులోనూ నూటికి 45 మార్కులు వచ్చిన వారికే ఇంటర్వ్యూ కార్డులు పంపినట్లు తెలుస్తున్నది. ఈ అభ్యర్థులకు ఇంటర్వ్యూకోసం ఎన్నుకోబడుచున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలరు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు, పార్లమెంటు సభ్యుడు శాసనసభ్యుడు శ్రీ డి. ఎస్. రాజు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. జగన్నాథరెడ్డిగార్లతోకూడిన కమిటీవారు తిరుపతిలో ఈ నెల 11 నుంచి 16 వరకూ, విశాఖపట్నంలో, 19 నుంచి 28 వరకూ, గుంటూరులో, 24 నుంచి 31 వరకూ ఇంటర్వ్యూలు చేస్తారు.

తిరుపతిలో విశ్వవిద్యాలయ ఆఫీసులోనూ, విశాఖపట్నంలో ఆంధ్ర మెడికల్ కాలేజీలోనూ, గుంటూరులో మెడికల్ కాలేజీలోనూ ఇంటర్వ్యూలు జరుగుతాయి.

కేంద్ర ప్రభుత్వంవారికి ఇందులో 6 సీట్లు ప్రత్యేకించారు. స్త్రీలకు 20 శాతం సీట్లు, తక్కిన వెనుకబడిన వర్గాలకూ తగినంత ప్రాతినిధ్యం ఇవ్వబడుతుంది. పాకిస్తాను నిర్వాసితులకు ఇంటర్వ్యూలు గుంటూరులో జూలై 30 న మేదీన జరుగుతాయి.

ఈ కోర్సులో ప్రవేశం కోరే అభ్యర్థులు అక్టోబరు 31 నాటికి ఎం. బి. బి. ఎస్. కోర్సు పూర్తి అయితే 17 పేండ్లూ, ప్రీక్లినికల్ కోర్సు కంటే 16 పేండ్లు వచ్చివుండాలి.

ఆయా జిల్లాలకూ ప్రాంతాలకూ జనాభా ప్రాతినిధ్యం ప్రకారం సీట్లు ప్రత్యేకించబడుతాయి. ఈ ఇంటర్వ్యూల కార్యక్రమం అంతా ముగిసి విద్యార్థులు కాలేజీల్లో చేరటవ్వటికి ఆగస్టు రెండవవారందాకా పట్టవచ్చు.

వాణిజ్య పంటలపన్ను రెమిషన్ ఇవ్వండి

ఆదిలాబాద్ జిల్లా బోధ్‌లో మూడు వేలమంది రైతుల ప్రదర్శన

బోధ్, జూలై 1

వాణిజ్య పంటలపన్ను ఈయేడు రెమిషన్ ఇవ్వాలని కోరుతూ మూడు వేలమంది రైతులు నేడిక్కడ ప్రదర్శనం చేశారు. ఒక వారంరోజులలో ప్రభుత్వం రెమిషన్ ఉత్తర్వులు జారీచేయకపోతే సత్యాగ్రహం చేయాలని బహిరంగ సభలో తీర్మానించారు.

తరువాత జరిగిన బహిరంగసభలో రైతుల కోర్కెలను బలపరుస్తూ కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల నాయకులు ప్రసంగించారు. బోధ్ తాలూకాలోని పట్వారీలు ఈ పన్నును తామే వసూలు చేయలేమని పై అధికారులకు చెప్పివేశారు కొంతమంది రాజీనామాలు కూడ ఇచ్చినట్లూ తెలుస్తున్నది.

పంటలు పాడయినా వాణిజ్య పంటలపన్ను మాఫీ చేయడానికి అధికారులు నిరాకరిస్తున్నందువల్ల తమ నిరసన తెల్పడానికై తాలూకా నలుమూలలనుండి కనీసమంది రైతులు నేడు తాలూకా తహశీల్దారు కార్యాలయంవద్దకు ఊరేగింపుగా వచ్చారు.

ఈ ఊరేగింపుకు జిల్లారైతుసంఘ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణశాస్త్రి, బోధ్ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ శంకరరావు, శ్రీ రామచంద్రం, శ్రీ లక్ష్మణరావు, శ్రీ గాజారెడ్డి, శ్రీ చిన్నాదాస్ నాయకత్వం వహించారు ఈ పంటలకు రెమిషన్ ఇవ్వవలసిందిగా పై అధికారులకు వెంటనే సిఫార్సు చేయాలనీ, ప్రస్తుతం సాగుతున్న నిర్బంధ వసూళ్ళు ఆపుచేయించాలనీ, తహశీల్దారు నుంచి కోరాయి. తహశీల్దారు తాను చేయగలిగినంతా చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు.

తరువాత సినిమా హాలులో శ్రీ రామకృష్ణశాస్త్రి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. కాంగ్రెసు తరఫున ప్రసంగించిన శ్రీ వెంకటరమణ, శ్రీ అంబారావు గారలు తానాలను, వాణిజ్య పంటపన్నులను రద్దుచేయించడానికి తాము నాయకత్వం వహిస్తామని వాగ్దానం చేశారు.

మాజీమంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి, కాకాని మున్నగువారిపై శిక్షణాచర్య

హైద్రాబాద్, జూలై 9

మాజీ మంత్రి శ్రీ గౌతు లచ్చన్నగారిని కాంగ్రెసు శాసనసభా పక్షంనుండి బహిష్కరించుతూ కాంగ్రెసు క్రమశిక్షణల ఉపసంఘం సిఫార్సుచేసింది. ఈ సిఫార్సులను నేడు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతను జరిగిన శాసనసభా పక్ష కార్యవర్గ సమావేశంవారు ఆమోదించారు.

మాజీ మంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి, శ్రీ కాకాని వెంకటరత్నం గారలపైన, తత్సమానులపై కూడా ఉపసంఘం క్రమశిక్షణ చర్యను తీసుకున్నది. వీరిని కూడా శాసనసభ పక్ష కార్యవర్గం ఆమోదించింది.

పై చర్యలను కాంగ్రెస్ శాసనసభాపార్టీ జనరల్ కౌంసిల్ ఆమోదించే లోగా వీరందరిని కార్యవర్గం తక్షణం సస్పెండుచేస్తూ తీర్మానించింది.

కాంగ్రెసుపార్టీలో క్రమశిక్షణా రాహిత్యానికి 'చారిత్రక మూల పురుషుడు' శ్రీ గౌతు లచ్చన్నగారేనని, అందుచేతనే తత్సమానులుగా బహిష్కరించవలసి వస్తుందని ఉపసంఘంవారు వివరించారు

మరొక మాజీమంత్రి అయిన శ్రీ కందుల ఓబులరెడ్డిగారు కూడా ఇదే విధంగా బహిష్కరణకు గురిఅయిన వారిలో ఉన్నారు. వారిని కాంగ్రెస్ శాసనసభ పార్టీ నుండి నాలుగు సంవత్సరాల కాలం బహిష్కరిస్తూ, తీవ్రతరంగా క్షమాపణ చెప్పుకుంటే తిరిగి తీసుకుంటామని సమావేశం వారు నిర్ణయించారు.

రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయిన శ్రీ కాకాని వెంకటరత్నం గారిని కూడా నాలుగు సంవత్సరాలకాలం కాంగ్రెస్ శాసనసభ పక్షంనుండి బహిష్కరించారు. ఎగువ సభ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు ఓడిపోవడానికి ప్రధాన కారకులు శ్రీ కాకాని వెంకటరత్నంగారేనని సమావేశం వారు తీర్మానించారు. వీరినికూడా తేమరకుగా క్షమాపణ చెప్పకుంటే చర్య ఉపసంహరిస్తామని అన్నారు.

నల్లగొండజిల్లా సభ్యుడు శ్రీ జి. నారాయణస్వామి, మహబూబ్‌నగర్ జిల్లా సభ్యుడు శ్రీ మహేంద్రజాన్, ఆదిలాబాద్ సభ్యుడు శ్రీ డి. నరసయ్యగార్లను కూడా అయిదు సంవత్సరాలపాటు కాంగ్రెస్ శాసనసభాపార్టీ నుండి బహిష్కరించారు. ఈ క్రింది శాసనసభ్యులకు ఉపసంఘం సిఫార్సులమేరకు సమావేశం వారు తీవ్రహెచ్చరికలు చేశారు.

శ్రీయుతులు మల్లిఖార్జుడి రాజేశ్వరరావు, తాళ్ళూరి జియ్యర్‌దాస్, రెడ్డి రామయ్య, జి. రామస్వామి చేశారు.

తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ రాజారెడ్డి, శ్రీలక్ష్మణరావు రైతులకోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు. శ్రీ రామకృష్ణశాస్త్రి ఉపన్యసిస్తూ ఈ సమస్యపై పార్టీ విధానాలు లేకుండా రైతాంగం ఐక్యంగా ఉన్నందుకు అభినందించారు. ఒకవారంలోపల రెమిషన్ ఉత్తర్వు జారీ అయితే సత్యాగ్రహం చేయాలనే జిల్లా రైతుసంఘం తీర్మానాన్ని బలపరుస్తూ సభలో తీర్మానించారు.

పన్ను మాఫీపై రెవిన్యూమంత్రితోడనే శ్రీ రామకృష్ణశాస్త్రి, లక్ష్మణరావు, చన్నాదాసు, వెంకటరమణగారలను రాయబారం పంపించాలని నిర్ణయించారు.

కాంగ్రెస్, శాసనసభా కాంగ్రెసు పార్టీల కార్యవర్గాలు క్రమశిక్షణల ఉపసంఘాన్ని నియమించాలని ఈ ఉపసంఘానికి అధ్యక్షులు శ్రీ కాకాని వెంకట్రత్నంగారు. సభ్యులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, జాన్ బాబ్ లక్ష్మీనరసయ్యగార్లు. ఆ ఉపసంఘం ఈ సిఫార్సులు చేసింది.

ప్రజల్లో కాంగ్రెసు సంఘం కూడా త్వరలోనే సమావేశమై తీవ్రమైన క్రమశిక్షణ చర్య తీసుకుంటుందనీ ప్రాథమిక సభ్యత్వం నుండి గూడా తొలగించ వచ్చునని తెలుస్తోంది. ప్రజల్లో కాంగ్రెసు కార్యవర్గం త్వరలోనే ఇందుకు సమావేశమవుతుందని తెలుస్తోంది.

అఖిల భారత వ్యవసాయ కూలీసంఘ నిర్మాణానికి కమ్యూనిస్టుపార్టీ యోచన

న్యూఢిల్లీ, జూలై 8

అఖిలభారత వ్యవసాయ కూలీ సంఘాన్ని నిర్మించే సమస్యను గురించి భారతకమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్, రైతు ఉపసంఘాల సంయుక్తసమావేశంలో నేడు చర్చించారు.

ఇలా నిర్మించే వ్యవసాయ కూలీ సంఘాన్ని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించాలా లేక కిసాన్ సభకు అనుబంధంగా అన్న సమస్యనుగురించి కూడా చర్చించారు.

కిసాన్‌సభను ఇంకా పటిష్టం చేయడం, రైతులు పండించే ఫలసాయానికి గిట్టుబాటుధర లభించేలా చూడటం, భూస్వాముల దోపిడీని అరికట్టడానికి మార్గాలు - వీటి విషయమై కూడా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

సమావేశం రేపుకూడా కొనసాగుతుంది.

సెక్రటేరియట్ సభ్యులు మొత్తం ఎనిమిదిమందిలో నేటి సమావేశానికి నలుగురుమాత్రమే హాజరయ్యారు. శ్రీ అజయఘోష్, ఎ. కె. గోపాలన్, డాంగే విదేశాలలో వున్నారు. జ్యోతిబసు గారు హైద్రాబాదులో పనులవల్ల తీరికలేక ఈ సమావేశానికి రాలేకపోయారు.

రైతురంగం విషయంలో సెక్రటేరియట్‌కు మునాయిదా కార్యక్రమ రచనలో తోడ్పడ్డంకోసం ఆంధ్ర, కేరళ, బెంగాలు, కేరళ మున్నగు రాష్ట్రాల రైతునాయకులతో కిసాన్ కమిటీని ఏర్పరిచారు. ఇందులో పదిమంది సభ్యులున్నారు.

ఆగస్టు అయిదవ తేదీన కేంద్ర కార్యవర్గ సమావేశం జరుగుతుంది. అప్పుడు జాతీయాంతర్జాతీయ సమస్యలపై సమగ్రమైన చర్చలు జరుగుతాయని అనుకొంటున్నారు.

పాలేరు వరద

హైద్రాబాద్, జూలై 9

కృష్ణానదిసరిహద్దుగల పాలేరు నది కొంగి అక్కడగల 'గాజీ' మీద నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలను అధికారులు నిలిపివేశారు. నీటి ప్రవాహం తగ్గేంతవరకు బండ్లు, మనుషులు పోకుండా పోలీసులను కాపలాచేశారు.

లెబనాన్ అధ్యక్షుని ఎన్నికకు ఆటంకం

బీరూట్, జూలై 8

లెబనాన్ అధ్యక్షస్థానానికి ఇరువర్గాలూ అంగీకరించగలిగిన అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలు ఇప్పుడు నన్నగిల్లాయి. జూలై 24 న పార్లమెంటు సభ్యులు జరపనున్న సమావేశంలో పాల్గొనరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుత అధ్యక్షుడు శామూన్ పదవీకాలం సెప్టెంబరు వరకు వుంది కాని ఈ లోగానే ఇరుపక్షాలకూ ఆమోదయోగ్యుడైన వ్యక్తిని ఎన్నుకొనడంకోసం జూలై 24 న సమావేశంజరపడానికి పార్లమెంటు సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో పాల్గొనవద్దని ప్రభుత్వం తమకు కనుకూలంలేని పార్లమెంటు సభ్యులను ప్రాధేయపడుతున్నది.

రాజ్యాంగరీత్యా ఎన్నికలకోసం జూలై 24 నుంచి పార్లమెంటు సమావేశం జరపవచ్చును. అందుకని ఆరోజున ఏకైకసారే సమావేశం జరిగితీరాలని స్వీకరపట్టు పడుతున్నారు. ఇప్పటి ప్రభుత్వ నిర్ణయం వల్ల స్వీకరకూ, ప్రభుత్వానికీ అభిప్రాయ భేదాలు ఇంకా తీవ్రతరం కాగలవని అనుకొంటున్నారు.

ఈ ఎన్నిక సమస్యను గురించి పత్రికలవారు ప్రధాని సామిసోలాను ప్రశ్నించగా ప్రస్తుత స్థితిలో కల్లోలాలను ఎక్కువ చేసే ఏపనిలోనూ ప్రభుత్వం తలమార్చ బోదన్నారు.

పార్లమెంటు సభ్యుల సమావేశానికి హాజరు కానున్న ప్రతిపక్ష సభ్యులకు ఏమైనా జరిగితే అందుకు ప్రభుత్వం బాధ్యత వహించి ఏమీవుండబోదనికూడా ఆయన అన్నారు.

అసలు ప్రధాన సమస్య తిరుగుబాటును అణచడమనీ, ఆ తర్వాత అధ్యక్షుని ఎన్నిక సమస్య తర్వాతనే అయిన అన్నారు. అదీకాక ఉభయులకూ ఆమోదయోగ్యుడైన అధ్యక్షుడు ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని నిర్వహించగలడని కూడా ఆయన అన్నారు.

లెబనాన్ రాజ్యాంగం ప్రకారం సెప్టెంబరు 24 నాటికి కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకోనకపోతే ప్రస్తుతాధ్యక్షుడే పార్లమెంటును రద్దుచేసి కొత్త ఎన్నికలకు పూర్వమే దేయాలి. అలాంటి పరిస్థితే ఏర్పడితే ఎన్నికలు కష్టే అన్నట్లవకుండ సాధ్యంకాదని ఇక్కడి వారంటున్నారు.

అధ్యక్షుడు చామూన్ మందు రాజీనామానిస్తే తప్ప కాదు ఈ ఎన్నికల్లో పార్లమెంటేతర ప్రతిపక్ష సభ్యులంటున్నారు.

అమెరికా ఆర్థిక సహాయానికి అభ్యర్థన

ప్రస్తుత సంక్షోభంలోంచి బైటపడ్డంకోసం అమెరికా డాలర్లు ఇవ్వాలని లెబనాన్ ప్రభుత్వం అభ్యర్థించినట్లు ఇక్కడి దౌత్యకర్తల వారి ద్వారా తెలియవస్తున్నది.



విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఆషాఢమాసం
బహుళ నవమి రా॥ 7 – 16
అశ్వని రా॥ 0 – 33

విశాలాంధ్ర

గురువారం 10-7-58
శకమాన ఆషాఢం 19–1880

ప్రభుత్వ పనివారల జీతాల సమస్య

ఇటీవల విజయవాడలో జరిగిన ప్రభుత్వ పనివారల సదస్సు, తమ కనీస కోర్కెలను ప్రభుత్వం తీర్చనిచో, ఆగస్టు 27 నుండి సమ్మె చేయాలని తీర్మానించింది.

ఎన్. జి. వో. ల జీతాల సమస్యను పరిశీలించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఇటీవలనే ఒక ఉపసంఘాన్ని నియమించింది. రాష్ట్ర ఎన్. జి. వో. ల సంఘం ఈ ఉపసంఘానికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, పూర్తి నివేదిక వెలువడేలోగా, ఎన్. జి. వో. ల అదనపు కరువు భత్యాన్ని రు. 12 లుగా పెంచింది. ఎన్. జి. వో. ల పిల్లలకు స్కూల్ ఫైనల్ వరకు ఉచిత విద్యాసౌకర్యం కలిగించింది.

కేరళ కమ్యూనిస్టు మంత్రి వర్గం, క్రింది తరగతి ఉద్యోగుల పెంపుదలకై ఇటీవల తీసుకున్న చర్యలు ప్రత్యేకంగా గమనించవలసినవి. ప్రభుత్వోద్యోగులకెవరికీ, కొద్ది మినహాయింపులతో, వెయ్యి రూపాయల కంటె హెచ్చుజీతం ఉండదని నిర్ణయించింది. క్రింది తరగతి ఉద్యోగుల కనీసజీతం రు. 67 లుగా ఉండాలని నిర్ణయించింది. ఇదే తరగతి ఉద్యోగులకు, పొరుగు రాష్ట్రమైన మద్రాసులో మొత్తం రు. 51లు మాత్రమే లభిస్తున్న విషయం గమనిస్తే, కేరళ ప్రభుత్వం కలిగించిన సౌకర్యం యెంతో విశిష్టత స్పష్టం కాగలదు.

కేరళ ప్రభుత్వంక్రింద పని చేస్తున్న సుమారు లక్ష మంది ప్రభుత్వోద్యోగులలో 98 వేల మందికి ఈ సౌకర్యం కలుగుతుంది ఈహెచ్చింపుఫలితంగా ప్రభుత్వానికి రు. 142 లక్షలు ఖర్చవుతుందని కూడా తెలుస్తున్నది. ఐనప్పటికీ జీతాల వ్యవస్థలో గల విపరీతమైన వ్యత్యాసాలను తగ్గించి, కనీస జీవితి సౌకర్యాలు ప్రతి ఒక్కరికీ కలిగించే దృష్టితో కేరళ ప్రభుత్వం ఈ చర్యను తీసుకున్నది.

క్రింది తరగతి ఉద్యోగుల జీతాల పెంపుదలకై కేరళ మంత్రివర్గం తీసుకున్న చర్య దేశమంతటా గొప్ప ప్రభావాన్ని కలిగించింది. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ పార్టీ కార్యదర్శి ఒక ప్రకటన చేస్తూ ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో కేరళను అనుసరించాలని సూచించారు.

ఆంధ్ర ప్రభుత్వానికిమాత్రం క్రింది తరగతి ఉద్యోగుల బాధలనుగురించి చీమకుట్టినట్లులేదు. ఇటీవల ఆంధ్రదేశమంతటా ప్రభుత్వ పనివారలు సభలు జరిపి తమ కోర్కెలు తెలియజేశారు. ప్రభుత్వంతో అనేక సార్లు సంప్రతింపులు జరిపారు. కాని ఫలితం లేదు కనుకనే వారు ఆగస్టు 27 న సమ్మె చేయాలని తీర్మానించారు.

ఆంధ్ర ప్రభుత్వం ఇకనైనా మేల్కొని ఎన్. జి. వో. ల తదితర ప్రభుత్వ పనివారల కోర్కెలను వెంటనే నెరవేర్చాలని కోరుతున్నాం. ఎన్. జి. వో. ల సంఘం కోరినట్లు కరువు భత్యాన్ని రు.12 లు పెంచాలి. హనుమంతరావు కమిటీ నివేదికను వెంటనే ప్రకటించాలి. ఆరు రూపాయల అదనపు కరువు భత్యాన్ని అన్ని ప్రభుత్వశాఖలలోను, 250 రూపాయలలోపు నెల జీతం పొందే వారందరికీ వర్తింపచేయాలి. ఆంధ్ర ప్రభుత్వం వెంటనే దలి ఈ సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం.

భత్యంలోకూడా విపరీతమైన వ్యత్యాసమున్నది. ఒక నగరంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగి, రు. 65 కరువు భత్యాన్ని పొందుతుండగా, అదే నగరంలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగికి రు. 22 లు మాత్రమే లభిస్తున్నది. జీవితావసర వస్తువులధరలననుసరించి నిర్ణయించబడే కరువు భత్యంలో ఒకే నగరంలో, ఇంత వ్యత్యాసం ఉండటం ఏవిధంగానూ సమంజసంకాదు.

అంతేకాదు, ప్రజాందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల రెండవ పేకమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ కేంద్ర ఉద్యోగులకు అదనంగా అయిదు రూపాయల కరువు భత్యాన్ని మంజూరు చేసింది.

మన పొరుగు రాష్ట్రమైన మద్రాసు, యన్. జి. వో ల కరువు భత్యాన్ని రు. 12 లు పెంచింది. ఎన్. జి. వో. ల పిల్లలకు స్కూల్ ఫైనల్ వరకు ఉచిత విద్యాసౌకర్యం కలిగించింది.

కేరళ కమ్యూనిస్టు మంత్రి వర్గం. క్రింది తరగతి ఉద్యోగుల పెంపుదలకై ఇటీవల తీసుకున్న చర్యలు ప్రత్యేకంగా గమనించవలసినవి. ప్రభుత్వోద్యోగులకెవరికీ, కొద్ది మినహాయింపులతో, వెయ్యి రూపాయల కంటె హెచ్చుజీతం ఉండదని నిర్ణయించింది. క్రింది తరగతి ఉద్యోగుల కనీసజీతం రు. 67 లుగా ఉండాలని నిర్ణయించింది. ఇదే తరగతి ఉద్యోగులకు, పొరుగు రాష్ట్రమైన మద్రాసులో మొత్తం రు. 51లు మాత్రమే లభిస్తున్న విషయం గమనిస్తే, కేరళ ప్రభుత్వం కలిగించిన సౌకర్యం యెంతో విశిష్టత స్పష్టం కాగలదు.

కేరళ ప్రభుత్వంక్రింద పని చేస్తున్న సుమారు లక్ష మంది ప్రభుత్వోద్యోగులలో 98 వేల మందికి ఈ సౌకర్యం కలుగుతుంది ఈహెచ్చింపుఫలితంగా ప్రభుత్వానికి రు. 142 లక్షలు ఖర్చవుతుందని కూడా తెలుస్తున్నది. ఐనప్పటికీ జీతాల వ్యవస్థలో గల విపరీతమైన వ్యత్యాసాలను తగ్గించి, కనీస జీవితి సౌకర్యాలు ప్రతి ఒక్కరికీ కలిగించే దృష్టితో కేరళ ప్రభుత్వం ఈ చర్యను తీసుకున్నది.

క్రింది తరగతి ఉద్యోగుల జీతాల పెంపుదలకై కేరళ మంత్రివర్గం తీసుకున్న చర్య దేశమంతటా గొప్ప ప్రభావాన్ని కలిగించింది. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ పార్టీ కార్యదర్శి ఒక ప్రకటన చేస్తూ ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విషయంలో కేరళను అనుసరించాలని సూచించారు.

ఆంధ్ర ప్రభుత్వానికిమాత్రం క్రింది తరగతి ఉద్యోగుల బాధలనుగురించి చీమకుట్టినట్లులేదు. ఇటీవల ఆంధ్రదేశమంతటా ప్రభుత్వ పనివారలు సభలు జరిపి తమ కోర్కెలు తెలియజేశారు. ప్రభుత్వంతో అనేక సార్లు సంప్రతింపులు జరిపారు. కాని ఫలితం లేదు కనుకనే వారు ఆగస్టు 27 న సమ్మె చేయాలని తీర్మానించారు.

ఆంధ్ర ప్రభుత్వం ఇకనైనా మేల్కొని ఎన్. జి. వో. ల తదితర ప్రభుత్వ పనివారల కోర్కెలను వెంటనే నెరవేర్చాలని కోరుతున్నాం. ఎన్. జి. వో. ల సంఘం కోరినట్లు కరువు భత్యాన్ని రు.12 లు పెంచాలి. హనుమంతరావు కమిటీ నివేదికను వెంటనే ప్రకటించాలి. ఆరు రూపాయల అదనపు కరువు భత్యాన్ని అన్ని ప్రభుత్వశాఖలలోను, 250 రూపాయలలోపు నెల జీతం పొందే వారందరికీ వర్తింపచేయాలి. ఆంధ్ర ప్రభుత్వం వెంటనే దలి ఈ సమస్యను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాం.

వ్యాఖ్యలు-విమర్శలు

శాసనసభా సమావేశం జూలై ఆఖరు వారాన ఆరంభమై జూలై కి వత తేదీతో వాయిదా పడ్డది. సమావేశపు లోతుపాతులనుగురించి ప్రజలకు విప్పి చెప్పవలసిన వాళ్ళు శాసన సభ్యులు. అయినా, పత్రికా ముఖంగా వెలువడిన వార్తల్ని బట్టి మనకు తోచిన వ్యాఖ్యానాలు మనం చేసుకుందాం.

ఈ తొలకరి సమావేశం ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి ప్రదర్శనతో ముగిసింది. భూముల స్వాధీనం బిల్లును ప్రభుత్వం తెచ్చిన సవరణలకే పరిమితం చేయక మరికొన్ని సవరణలతో కలిపి చర్చించడానికి అవకాశం యివ్వాలని ప్రతిపక్షం కోరింది. స్పీకర్ అందుకు అంగీకరించారు కనుక వ్యాఖ్యాతాత్పర్యాలు అందుకు అలిగి తాను ప్రతిపాదించిన బిల్లును తానే హఠాత్తుగా ఉపసంహరించుకున్నారు. "నేను కారణాలు చెప్పదలచుకోలేదు, చెప్పను" అన్నారాయన. అపాత్ర దానం చేసినా, అర్హతలేని దానంచేసినా అత్తెగారు చేయవలసిందేగాని యీ హక్కు మా కొక్కడికనే మనస్తత్వమే స్పీకర్‌పై జరిగిన యీ ప్రచ్ఛన్న యుద్ధానికి కారణం. అందుకే అసమ్మతి తెలిపింది ప్రతిపక్షం.

♦ ♦ ♦

ఈ ఒక్క విషయమే గాదు. అనేక సందర్భాల్లో మంత్రులిచ్చిన సమాధానాలు కళ్ళుమూసుకు నందికనపడుతున్నా "అసి నంది కాదు; పందు" అని వాదించే వరుసనే వున్నాయి.

నల్లగొండ జిల్లాలో ఏర్పడిన బ్లాక్ పంచాయితీ సమితిలో కలెక్టర్ మీదట మాస్టరు కమ్యూనిస్టుల్ని నియమించి తర్వాతతొలగించారు. అందుకు కారణం పైనుండివచ్చిన ఆదేశాలన్నారు. ఇదిగాకుండా వివరణ కాదా అనేనాటి ప్రశ్నకు "గ్రామానికి ఎవరు ప్రతినిధులని కలెక్టరు అనుకొంటే వారినే వేశారు. అందులో తప్పులేదు. దిద్దుకొనే సమస్యాలేదు" పొమ్మన్నారు ముఖ్యమంత్రిగారు ఆ ఆరోపణలో ఏమాత్రం సత్యం లేదన్నారు ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు.

'నిష్పక్షపాతంగా' వ్యవహరించడంలో అందెవేసినచేయి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు. శాసనసభలో వారు సమాధానమిస్తున్న నాటికి ముందు రోజునే వారి స్వస్థానంలో నాదెళ్ళ పంచాయితీ బ్లాకు సమితి ఎన్నికలు జరిగాయి. శ్రీవారి అనుయాయుల్ని 5 గురిని కోఆప్ట్ చేయించుకొన్న వారి సోదరుడు ఆ సమితికి అధ్యక్షులైనారు. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు స్థానికస్వపరిపాలన శాఖకు మంత్రిగా వుండగా వారు ప్రదర్శించిన 'నిష్పక్షపాత వైఖరికి' సజీవ చిహ్నాలు నేటికీ అనేక గ్రామాల్లో కలకాలేస్తున్నాయి. కర్నూలు జిల్లా కంభం మేజర్ పంచాయితీలో, గుంటూరు తాలూకా పొన్నెకల్లులో పంచాయితీ బోర్డులకు ఎన్నికలు జరిగి సంవత్సరం దాటింది కాని అధ్యక్ష ఎన్నికలు నేటికీ జరగలేదు. కారణం అక్కడి ప్రజలు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడి అనుయాయులనూ, నేటి ఆర్థిక మంత్రిగారి అనుయాయులనూ ఓడించి అధిక సంఖ్యలో కమ్యూనిస్టుల్ని ఎన్నుకోవడమే. చెప్పే మాటలకు చేసే చేతలకు ఖుద్దీపడ్డీ ఎక్కడైనా గోచరిస్తున్నదా?

♦ ♦ ♦

ప్రభుత్వం తెలంగాణా ఉద్యోగులకు యిచ్చిన హామీకి భిన్నంగా వారిని ఉద్యోగానుండి తొలగించిన మాట వాస్తవం అవునా కాదా అని శాసనసభలో ఒక ప్రశ్న వచ్చింది అలాంటి హామీ యిచ్చినట్లులేదని ఆర్థిక మంత్రి జవాబుచెప్పారు. హామీ యిచ్చిఅయినా వుండాలి; యివ్వకుండానైనా వుండాలి; యిచ్చినట్లు తేదనే సమాధానం ఏమిటని ప్రతిపక్ష నాయకులు నిలదీశారు. సమాధానం సరిగాలేదని స్పీకర్ మందలించారు. కాను చెప్పిందే సరైన సమాధానం అని అడ్డం తిరిగారు మంత్రిగారు.

♦ ♦ ♦

స్థానిక సంస్థలమంత్రి శ్రీ సంజీవయ్య గారు చెప్పిన సమాధానాన్ని బట్టి తెనాలి మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దు చేయాలనుకునే నిర్ణయానికి ప్రభుత్వం ఏనాడో వచ్చింది. అయితే ఆర్థ గంటసేపు ఆనమస్యను చర్చించడం అని ప్రతిపక్షం అనేసరికి అందుకు "తగినంత సమాచారం ప్రభుత్వం ముందులేద"ని ముఖ్యమంత్రిగారు జవాబిచ్చారు. తగినంత సమాచారం లేకపోయినా ప్రజలెన్నుకున్న ఒక మున్సిపల్ కౌన్సిల్‌ను రద్దుచేయాలనే నిర్ణయానికి వచ్చిన ఘనకీర్తి శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గానికే చెల్లు.

♦ ♦ ♦

విశ్వవిద్యాలయాల బిల్లులను సెలెక్టు కమిటీలకు పంపారు. ఆ బిల్లులు ప్రజాస్వామిక సూత్రాలకు తిలోదకాలిచ్చే పనికి ప్రజాభిప్రాయం. అన్ని పక్షాలకుచెందిన శాసనసభ్యులూ ఎక్కువమంది ప్రభుత్వసవరణలను వ్యతిరేకించారు. వీటి పర్యవసానం ఏమౌతుందో తెలియదుగాని విద్యాశాఖామాత్యుల వైఖరిమాత్రం ఏమీ ఆశాజనకంగా లేదు.

మాతృభాషలో విద్యాబోధన జరగాలని లోకం కోరుతూ వస్తున్నది. కాని విద్యామంత్రి హిందీ బోధనా భాషగా వుండాలంటారు. ఉపాధ్యాయసంఘాలుండటం, వాటిలో సభ్యులుగా చేరడం నేరంకాదని జడ్జీలు తీర్పువిచ్చారు. ఆ తీర్పుల్ని ధ్వంసం చేస్తున్న విద్యామంత్రి మాత్రం పదవికి అర్హులేనట. వాటిని అమలు జరపమని కోరే ఉపాధ్యాయులు మాత్రం విధ్వంసకారులూ, ఉద్యోగానర్హులూ నట.

శ్రీ పట్టాభిరామారావుగారి హయాంలో పాఠ్యక్రమాలను జాతీయం చేస్తున్నందుకు సంతోషించదామనుకున్న వారికి ఆశాభంగం కలిగింది. అడుగులో నే హంస పొడుగూ, విదవతరగతి పాఠ్యక్రమం తయారైంది. విద్యాశాఖామాత్యుల అసమాన సామర్థ్యం కారణంగానో ఏమోగాని యీ యేడు హైస్కూల్ విద్యార్థులకు ఆగస్టులోగాని పాఠ్యక్రమాలు అందవు. ఈ ఏడు స్కూల్ ఫైనల్ విద్యార్థులు ఆంధ్రలో 28శాతం, మాత్రమేఉత్తీర్ణులవడానికి ఇలాంటి ప్రభుత్వనిర్లక్ష్యం ఎంతవరకు కారణమో పరిశీలించుకునే అవసరం విద్యామంత్రిగారు గుర్తించరు. "ఎక్కువమంది ఉత్తీర్ణులవ్వాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తలిదండ్రులు ఆసక్తికనపరచాల"ని ఉద్బోధలు మాత్రం చేశారు. పోనీ ఆసక్తి కనపరిచి ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ కాలేజీల్లో సీట్లు యిస్తారా అంటే అది నా బాధ్యత గాదని ఆనక్కి ఆశాభంగంతోడు చేశారు విద్యామంత్రి.

♦ ♦ ♦

కాంగ్రెసుపార్టీ సోషలిస్టు తరహా సమాజాన్ని ధ్యేయంగా పెట్టుకున్నది. మన రాష్ట్రాన్ని పాలిస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వం. వ్యత్యాసాలు తగ్గించడంలోనూ, పన్నులు వేయడంలోనూ ఎక్కడా మచ్చుకైనా దొరకదు యీ సోషలిస్టు తరహా విధానం. వస్తుంది వస్తుంది అని చెబుతున్న వ్యవసాయ సంస్కరణల బిల్లు సమగ్ర స్వరూపం చూద్దామంటే ఈ సమావేశంలోనూ అది బయటపడలేదు.

మన నాస్తత్వాలు చూడాలంటే అంక భూములున్ని, బంజరు భూములను పేదలనుంచి ఎలా గుంజుకుందామా అనే ఘోరమే మంత్రుల్లో ప్రదర్శితమవుతోంది. ఆక్రమణల సవరణ బిల్లు తెచ్చింది అందుకే. బంజరు భూముల్ని పేదలకిస్తే యేమౌతుంది? కనక ట్రాక్టర్లు పెట్టి దున్నేవారికివ్వాలనే తత్వం వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి గారిది. నూజివీడులో గుడిసెలు తగలబడిపోయిన జనానికి పెంకుటిళ్లు కేటాయించమని హోంశాఖా మంత్రి శ్రీ రంగారెడ్డిగారు సలహా యిచ్చారట. కరువుతో బాధపడుతున్న జనాన్ని జాలి కిచ్చడే విషయం అయినా దొరకటంలేదా అన్నాడట వెనకటికో వైశ్యప్రభువు. అలాగేవుంది యీ వైఖరీనూ.

"భారతదేశం పేదలదేశం కనుక పేదలకు ఉచిత లీగల్ సహాయం అంటూ ప్రారంభిస్తే ప్రభుత్వం నడవాలి తీస్తుంద"ని ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ [illegible] రావు లక్ష్మణరావు పేదలకు ఉచిత లీగల్ సహాయం చేయాలనే అనధికార బిల్లును వ్యతిరేకించారు. పైగా అలా విత్రలు మనగానే పొలకట్ట వైఖరిలో కనపడకు. కనక పేదలకు ఉచిత లీగల్ సహాయం అంటూ ప్రారంభిస్తే ప్రభుత్వం నడవాలి తీస్తుంద"ని ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ [illegible] రావు లక్ష్మణరావు పేదలకు ఉచిత లీగల్ సహాయం చేయాలనే అనధికార బిల్లును వ్యతిరేకించారు. పైగా అలా విత్రలు మనగానే పొలకట్ట వైఖరిలో కనపడకు.

అణ్వాయుధజూదంలో ఆసియా వాసులు ఆటకాయలు కారాదు

'న్యూస్టేట్స్‌మన్' వారపత్రికకు ఇండొనేషియా అధ్యక్షుడు సోకర్నో లేఖ

అణ్వాయుధాల జూదంలో ఆసియా దేశాలు పాచికలు కారాదని ఇండొనేషియా అధ్యక్షుడు సోకర్నో ఒక హెచ్చరిక చేశారు. ఈ సందర్భంలో పశ్చిమ రాజ్యాలవారి వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ "న్యూస్టేట్స్‌మన్" అనే బ్రిటిష్ వార పత్రికకు ఒక లేఖ వ్రాశారు. ("హిందూ" పత్రిక ఉల్లేఖించిన ఆ లేఖను పాఠకుల కందిస్తున్నాం. సం॥)

శ్రీ సోకర్నో తన లేఖలో ఇలా అన్నారు:

హైడ్రోజన్ బాంబులు గురించి ఎరల్ రస్సెల్ క్రుశ్చేవ్‌తోనూ డల్లెస్‌తోనూ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఇండొనేషియాలో మేమంతా అత్యంతాసక్తితో పరికించాం. హైడ్రోజన్ బాంబులుగల కొన్ని దేశాలలో వాటికి వ్యతిరేకంగా ప్రజోద్యమాలు ఉవ్వెత్తున పొంగుతున్న విషయాన్ని కూడా తిలకించి భారం తగ్గినట్లు భావించాం. ఈ విషయంలో ఒక ఆసియా వాసి వాణినికూడా వినిపించాలని నేను భావిస్తున్నాను. అందుకనే పిలవని పేరంటంగానే ఈ లేఖమీకు వ్రాస్తున్నాను. హైడ్రోజన్ బాంబుల పాటవపరీక్షకై పాశ్చాత్య రాజ్యాలు ఎన్నుకున్న ఆసియాఖండానికి దాదాపు నడిజాడ్డునగల జకార్తా నగరంనుంచి ఈ లేఖ వ్రాస్తున్నాను.

యుద్ధకాలం ఆటం బాంబులకు గురియైనవారు ఆసియావారు. శాంతికాలంలో కూడా హైడ్రోజన్ బాంబు పాటవపరీక్షలకు గురి అయేవారిలో ఎక్కువమంది ఆసియావారే నని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. అందునని ఈ విషయంలో ఆసియా ప్రజల వాణిని వినవలసిన తరుణం వచ్చింది. బ్రతకడమో అణ్వాయుధాలకు ఆహుతి అవడమో తేల్చుకొనే అవకాశం మా చేతుల్లోలేదన్నమాట నిజమే. కాని కనీసం నిరసన తెలిపేహక్కు, కర్తవ్యమూ మా కుంది మా భవిష్యత్తు కూడా మీ భవిష్యత్తు కన్న ఏమీ తక్కువ ప్రమాదంలో లేదు

అణ్వాయుధాలను ప్రయోగించే వారికిమాస్తే నాకు జాగుప్స కలుగుతున్నదు నిజిగా, తండ్రిగా ఆసియా వాసిగా, భగవంతుని ఆకారంలో జన్మించిన మానవునిగా చెపుతున్నాను. వారు తమ నాగరికతా రూపాల రక్షణను గురించి మాట్లాడుతారు.

కాని అవసరంకన్తే అనాగరికతను శాశనం చేయడానికి కూడా వెనుకాడని దృఢ నిశ్చయం వారి విధానానికి మూలం. అంతే అవినాశనం వారికే పరిమితం కాదు. అణ్వాయుధ యుద్ధములో తటస్థత అనేది వుండదు. ఆ యుద్ధ స్వభావమే అంత. వారి "సుస్థిర" నాగరికతలో ఎక్కడో ఏదో చెడిపోతేనుకూడా అణ్వాస్త్రాలలో కాలి భస్మంకాక తప్పదు. ఎక్కడో ఆర్కటిక్‌లో వున్న ఒక అణుకీలుకం మీద ప్రపంచ భవిష్యత్తు అంతా ఆధారపడి వుందని తలంచుకొంటేనే భయంవేస్తోంది.

అమెరికా సిద్ధాంతాలకు వైతిక న్యాయం ఆధారభూతమని మీకు వ్రాసిన లేఖలో డల్లెస్ పేర్కొన్నారు. దీనితో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన, కమ్యూనిస్టు మేనిఫెస్టోల ప్రపంచంలో గొప్ప రాజకీయాత్మావోద్వేగాలను కలిగించాయని నేనెలా అంగీకరించానో ఈ విషయాన్నికూడా అలాగే అంగీకరిస్తాను. కాగా ఆ నైతిక న్యాయాన్ని కాపాడుకోవాలని పక్రంచేయడాన్ని మాత్రం అంగీకరించజాలను. ఆవక్రత బరువు పిలవనివారిమీదా పుట్టనివారిమీద కూడా పడుతుంది.

అణ్వాయుధాలుగల ఇరువాగుల వారూకూడా తమ ప్రధాన ప్రయోజనాలనుకున్న వాటిని కాపాడుకోవడంకోసం అణుయుద్ధం చేయడానికి సిద్ధంగా వున్నారు. ఇందులో ఎవరూ కూడా అనువుగావున్న అవకాశాన్ని జారవిడుచుకోవడానికి సిద్ధంగాలేరు. ప్రతీకార చర్యల విషయంలో ఎటువేపువారిది వైపేయి కాకుండా చూడాలని ఇద్దరూ దృఢ నిశ్చయంతో వున్నారు. నేటి రాజకీయ జీవిత వాస్తవ స్వరూపం ఇది. వారి సిద్ధాంతాల ప్రధానమనుకొన్నంతకాలం ఈ పరిస్థితి ఇలాగే వుంటుంది.

ఆసియా స్థితి

ఇలాంటి పరిస్థితుల్లో ఆసియా వాసులమైన మేము ఈ జూదంలో ఆటకాయలం తప్ప మరేమీకాము. మాకు ఆటంబాంబులు లేవు. అందుకు ఎంతో ధన్యులం. అయినా ఆసియా వారి అభిప్రాయాన్ని నరకగోనక పోవడం అజ్ఞత అనిపించుకుంటూంది. ప్రస్తుత పరిస్థితి అంటే మా నాటి కానాడు పెక్కుసం కలుగుతున్నదని మీకు నిస్సంశయంగా చెపుతున్నాను. పశ్చిమదేశాలవారి వైఫల్యాలకు నైతిక పతనాలకు సర్వదా బలి అయేవారు ఆసియావారే.

నైతిక సంక్షోభం

పశ్చిమదేశాలవారు నైతిక సంక్షోభంలో పడ్డారు. అసలు ముందు తరాలవారంటూ వుంటే ఈ ఇరవయవ శతాబ్దం ఉత్తరార్థంమీద వారి తీర్పు ఎలావుంటుంది? ఈ భయంకర ఆయుధాల ప్రయోగం మాట అటుంచి వాటి పాటవ పరీక్షలకే బేలాది ప్రజలు, పుట్టినవారు పుట్టని వారు ఇప్పటికే గురి అయ్యారనడంలో సందేహంలేదు. సర్వేశ్వరునికి చెందవలసిన శక్తులను మీ స్వంత శక్తులుగా భావిస్తున్నారు. తండ్రుల పాపాలు, అంటే మీ పాపాలు. మీ బిడ్డల మెడకు చుట్టుకొనేటట్లు ఇప్పటికే చేశారు. ఆసియా వాసులైన మేం మిమ్మల్ని నాగరికతా రక్షకులుగాను భవిష్యత్తుకు వైతాళికులుగాను భావించడం లేదు. మిమ్మల్ని మృత్యువుగా మృత్యుదూతలుగా భావిస్తున్నామంటే నమ్మండి.

ఇండొనేషియాలో హైడ్రోజన్ బాంబు వ్యతిరేక సప్తాహం జరుగుతున్నది. ఆ సందర్భంలో ఈ లేఖ వ్రాస్తున్నాను. నా ప్రాసాదంముందు బేలాదిప్రజలు గుమిగూడుతున్నారు. వారు కమ్యూనిస్టులని కాని, కమ్యూనిస్టులు చెప్పినమాటలు వినితచ్చిన వారనికాని అనుకోవద్దు. వారు సామాన్యులు. తమ భవిష్యత్తును గురించి విచారాశ్చర్యాలలో మునిగి తేలుతున్నవారు. తమ సామాన్య జీవితాలు అంతం కారాదని తాము చేయని తప్పులకోసం ఎక్కడో దూరాన మనుష్య వెంగం తెలియని వారు చేసిన తప్పులకోసం తమ ఆశలడుగంటు కారాదనీ ఆశిస్తున్నవారు. పాశ్చాత్యరాజ్యాలు పసిఫిక్‌లో పరికోత్తగా పాటవ పరీక్ష పరంపరలు జరపనున్న సందర్భంలో ఈ హైడ్రోజన్ బాంబు వ్యతిరేక సప్తాహం జరుగుతోంది.

రాష్ట్రంలో ఏర్పడిన సోషలిస్టు పోరమ్ సభ్యులు గూడాను. ఈ మన వస్తత్వాలతో సోషలిస్టు తరహా సమాజంవైపు ఎలా పురోగమిస్తారో వారికే తెలియాలి.

ముప్పయి అయిదుకోటి రూపాయలు కిమ్మత్తుచేసే జంక్ రేకుల్ని "ఆ ధరకు కొన్నట్లూ ఆ సరుకు అందినట్లూ, తనిఖీ అయినట్లూ, అంతా సరిగా నేవున్నట్లూ" సరుకు లేకుండానే రికార్డు అయిపోయిందని యీ మధ్య అంచనాల సంఘం వెల్లడించింది. మనవాళ్లు చెప్పే సోషలిస్టు తరహా సమాజాన్ని గూడా యిలాగే నకలాడు చేయిస్తారేమో!

మంత్రులిచ్చిన సమాధానాలు చూసినా వారి మనస్తత్వాలు గమనించినా ప్రజాభిప్రాయానికి ఆలవాలాలుగా వున్నట్లు తోచదు. పైగా శాసనసభలో అధికసంఖ్యాక బలం ఉన్నదనే అహంకారం, తాము ఎట్టిన తుంటేటికి మూడేళ్ళకోసారి పట్టుదలా అడుగడుగునా ప్రదర్శితమవుతోంది. ప్రతిపక్షమంటే ఎవనంగాని, ప్రజాస్వామ్యం అంటే గౌరవం వ్యతిరేక సప్తాహం జరుగుతోంది.

నవజైనా విశేషాలు

చిన్నతరహా నీటిపారుదల సౌకర్యాలు

చిన్నతరహా నీటిపారుదల సౌకర్యాలు కల్గించేందుకు నవజైనాలో సాగుతున్న దేశవ్యాపిత ఉద్యమం వల్ల ప్రతిరోజూ 67 వేల హెక్టర్ల (హెక్టర్ అంటే దాదాపు 2½ ఎకరాలు) భూమికి నీటివసతి సౌకర్యాలు ఒనగూరుతున్నాయని ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయి.

నూరదూరంగా వున్న పర్వత ప్రాంతాల్లో కూడా చిన్న తరహా నీటి పారుదల సౌకర్యాలు జైతాంగానికి బాగా అందుబాటులో వుంటున్నాయి. 1957 నవంబరు నుండి 1958 ఫిబ్రవరి నాటికి 70 లక్షల 86 వేల హెక్టర్ల భూమి సాగులోకి వచ్చింది. మొత్తం ఈ సంవత్సరం జరగాలనుకున్న దాంట్లో సాలుగోవంతు భూమి యిప్పటికే సాగైంది.

ఇంతవరకూ దేశం మొత్తంమీద సాగైన భూమి 4 కోట్ల 20 లక్షల హెక్టర్లు. నీటి పారుదల కార్యక్రమ నిర్వహణకై ఉద్యమాన్ని మరింత కొనసాగిస్తే సాగుకు లాయకయ్యే భూమి 6 కోట్లు 60 లక్షల హెక్టర్లకు చేరుకుంటుందని నీటి పారుదలశాఖ మంత్రి ఘూసోయా ప్రకటించారు.

మరనాగళ్ళ వినియోగం

తరతరాలుగా మినియోగిస్తున్న పాత వ్యవసాయ పనిముట్లు స్థానే నేడు పెద్దఎత్తున మరనాగళ్లు వ్యవసాయంలోకి వస్తున్నాయి గత కొద్ది నెలల్లోనే నైనాలోని వివిధ ప్రాంతాల్లోను 70 రకాల ట్రాక్టర్లను పుత్పత్తి చేశారు.

అక్షరాస్యత

నిరక్షరాస్యతను నిర్మూలించడానికి పెద్ద ఉద్యమం సాగుతోంది. ఖాళీ సమయాల్లో "విద్యనభ్యసిస్తున్న రైతాంగం" సంఖ్య 4½ కోట్ల 60 లక్షల మంది. అంటే నైనా జనాభాలో ఈ సంఖ్య దాదాపు 1/10 వ వంతు అన్నమాట.

పారిశ్రామికాభివృద్ధి:

గత సంవత్సరం మే నెలలో పోల్చితే, ఈ సంవత్సరం మే నెలలో నైనా పారిశ్రామికోత్పత్తి 46% అధికంగా జరిగింది.

అలాగే ఈ సంవత్సరం తేయాకు నాటికి ధాన్యం పంట నిలువటికన్నా 1 కోటి 10 లక్షల టన్నుల అదనంగా పండింది.

మందుల ఉత్పత్తి

ప్రప్రథమంగా అనేక రకాల మందులను తయారుచేయడంలో నవజైనా అద్భుత విజయాన్ని సాధించిందన నైనా ఆరోగ్యశాఖవారు ప్రకటించారు.

ఈ మందుల్లో "ఏంట్రో మైసిన్" అనే మందుకూడా వున్నదట. దీనిని తయారుచేసే పద్ధతులు అమెరికాలో కన్నా అభివృద్ధి చెందినవిగా వున్నాయని తెలుస్తోంది.

సంస్కృతం నుండి సాంకేతికపదజాలం

తీసుకోదగునని రాష్ట్రపతి ఉద్బోధ

హైద్రాబాద్, జూలై 8

మనకు శాసలసిన సాంకేతిక పదజాలాన్ని విశేష భాషలనుండి కాక సంస్కృతం నుండే తీసుకోదగునని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడిక్కడ అన్నారు. మహారాజా కృష్ణ బాండ్ భవనాలను కేంద్ర సంస్కృత పరిషత్తుకు దానంగా తీసుకుంటూ రాష్ట్రపతి పైవిధంగా అన్నారు. ఈ భవనాలలోను దీనిని ఆనుకొనివున్న 19 ఎకరాల భూమిలోను సంస్కృత కళాశాలను ప్రారంభిస్తారు. జాతీయ భాషాశాస్త్ర పరిశోధన కేంద్రాల డైరెక్టరు కేంద్ర సంస్కృత పరిషత్తు సభ్యుడు అయిన శ్రీ కె. ఎస్. కృష్ణన్ రాష్ట్రపతికి స్వాగతం యిస్తూ సంస్కృతభాషను ఎంతమాత్రం అలక్ష్యం చేయకూడదనీ అంటూ రాష్ట్రపతి పైవిధంగా అన్నారు. ఈ భవనాలలోను దీనిని ఆనుకొనివున్న 19 ఎకరాల భూమిలోను సంస్కృత కళాశాలను ప్రారంభిస్తారు. జాతీయ భాషాశాస్త్ర పరిశోధన కేంద్రాల డైరెక్టరు కేంద్ర సంస్కృత పరిషత్తు సభ్యుడు అయిన శ్రీ కె. ఎస్. కృష్ణన్ రాష్ట్రపతికి స్వాగతం యిస్తూ సంస్కృతభాషను ఎంతమాత్రం అలక్ష్యం చేయకూడదనీ అన్నారు.

సవరణ

ఆంధ్

రేడియో

శుక్రవారం జూలై 11

విజయవాడ (857.1 మీటర్లలో)

ఉదయం: 6-40 భక్తిరంజని అన్నమాచార్య సంకీర్తనలు; 7-15 అల్లు సత్యవతి: వయోలిన్; 7-40 గాంధీ చర్చ - భజనావళి; 8-10 సుగమ సంగీత్; 1-30 శాస్త్రీయ వాద్యసంగీతము, మహ్మద్ మరీఫ్: విచిత్రవీణ, మనహార్ బర్వే: కాస్టింగ్; తర 2-0 వేణువు: నిలయ విద్వాంసులు; 2-20 ఉన్నతపాఠశాల విద్యార్థులకు; 2-50 వేణువు; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - స్వాతంత్రవీరులు: లెనిన్ ప్రసంగం, సంగీతపాఠము; సా॥6-15 గ్రామస్థుల కార్యక్రమం - ఈ రోజుల్లో ఇవి అవసరం: పోడుపు ప్రసంగం, 'మా గ్రామం చూడండి', పల్లెపాటలు, ఊరుబావి మచ్చటలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-15 గ్రామస్థుల కార్యక్రమం - అనాజ్‌పురం గ్రామం నుండి పిల్లల కార్యక్రమం; 7-30 ఎ.కె.పి. నటరాజన్: క్లారినెట్ (తిరుచ్చి నుండి రిలే); 9-15 సిద్ధాగమనము (మనుచరిత్రం నుండి) నీరింజల్ నాటిక (మొదటి భాగము) రచన: వింజమూరి శివరామరావు; 9-30 గీతావళి; 9-50 అల్లు సత్యవతి: వయోలిన్.

హైద్రాబాద్ (405.4 మీటర్లలో)

ఉదయం: 7-15 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్; 2-0 వాద్యసంగీతం; సా॥2-20 ఉన్నతపాఠశాలవిద్యార్థులకు; 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 3-30 సంగీత సుధ; సా॥ 6-15 గ్రామసీమ (విజయవాడ రిలే); 7-15 గ్రామసీమ (విజయవాడ రిలే); 7-30 శ్లోకాంటెస్ట్ (తిరుచ్చినుండి రిలే); 9-15 ఉర్దూలో వార్తలు; 9-30 గీతావళి; 9-50 గాంధీచర్చ (హిందీ); 10-0 వై. సత్యనారాయణ్: సితార్; 10-30 వాతావరణ సూచన, సమాప్తి

మద్రాసు-బి (211.3 మీటర్లలో)

మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 గీతమాలిక; 1-40 గీతమంజరి; 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 2-50 వేణువు: (విజయవాడ నుండి రిలే); 3-0 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; సా॥ 6-15 గ్రామస్థుల కార్యక్రమం(విజయవాడ రిలే); 7-15 (విజయవాడరిలే); 9-20 మక్కాట్టిక్ అంగంగళ్: తిరువాళుం, పండిగైయుం (తమిళ ప్రసంగం); 9-40 గానవలహరి - అరియక్కుడి రామానుజ అయ్యంగార్.

బజారు ధరలు

విజయవాడ, జూలై 9

[మధ్యాహ్నం 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి పుట్టి	రు 106	8 0
నూపా	105	12 0
నవరసు	72	8 0
కేండి 100 తులములు	179	0 0
1 తులము	1	14 0

ధాన్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 38	0 0
కంకణాలు	26	0 0
12 నెంబరు	25	8 0
అక్కర్లు	25	4 0
కుడుమ	24	8 0
కొబ్బరిమసి	24	8 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు. 69	0 0
కంకణాలు	61	0 0
12 నెంబరు	59	0 0
అక్కర్లు	57	0 0
కుడుమ	56	8 0
కొబ్బరిమసి	56	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥	49	8 0
కందులు 42 0 0	47	0 0
నల్లపెసలు (మూగాడి)	66	0 0
పచ్చపెసలు 230 పౌ॥	70	0 0
పచ్చపెసలు (పెట్టెవి)	65	8 0
కనగలు (తేలగాళి)	45	0 0
,, (పంజాబు)	38	0 0
ధనియాలు (26కంచాలు)	24	0 0
ఉలవలు	42	8 0
ఆముదాలు	46	0 0
కంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరినూనె డబ్బా	38	12 0
కెల్లుల్లి రుణము	9	0 0
లెల్లం ,, 8-10-0	6	0 0
మిర్చి ,, 14-0-0	19	0 0
నిరుల్లి	2	2 0
తింతపండు ,, 4-4-0	5	6 0
నువ్వులనూనె ,,	38	0 0
తేరుళినగవప్పు 177 పౌ		
జద్దయ్యపేట	66	8 0
కోదాడ	67	8 0
నూనె మణుగు	16	12 0
,, టిన్ 160 పౌనులు	20	4 0
తవుడు 114 పౌ (రాంజీ పట్టు)	11	0 0
మూడవపట్టు	12	0 0
కొబ్బరికాయలు1000	176	0 0
గంచులు 100	98	0 0
కిటో ఫార్వర్డు జూలై	90	0 0

బీదరైతులపై వేలాది రూపాయల పెనాల్టీ

ఖమ్మంజిల్లాలో జరుగుతున్న ఉదంతాలు

ఖమ్మం, జూలై 6

ఖమ్మం జిల్లాలో, భారీకి తాతా, పోరంబోకు మొదలగు భూములపై 5 నుండి 10 రెట్లవరకు అధికారులు తావానులు విధించి, అవి చెల్లించలేని సాగుదార్ల వ్యవసాయ పనిముట్లు జప్తు చేస్తున్నారు. ఇందువల్ల జిల్లా పేద రైతాంగంలోను, వ్యవసాయ కూలీలలోను తీవ్ర సంచలనం బయలు దేరింది.

ఈ విషయమై ఖమ్మంజిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ బోడెపూడి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యదర్శి రజాఖ్ అలీ చేసిన ప్రకటనలో ఇంకా క్రింది విషయాలను పేర్కొన్నారు.

బంచరాయి, పోరంబోకు వగైరా భూములు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగానో లేక అనుమతి లేకుండానో దున్నుతున్నారనే సాకుతో తావానులు విధించుట మాటటుంచి, ప్రభుత్వోద్యోగులుఅవకతవక లెక్కలకు రైతుల పట్టా భూములపై కూడా తావానుల విధింపు జరిగిందంటే, ఈ తావానులవిధింపు ఎంత విచక్షణా రహితంగా వుందో బోధపడగలదు. కుచ్చుకు కొన్ని ఉదాహరణలను మాత్రమే ఇస్తున్నాం.

ఖమ్మం తాలూకా మల్లెపల్లి చింతగుర్తి గ్రామంలో 1330 వ ఫసలీలో సర్వే నెం. 266 మింజూమిలె 818 ఎకరముల భూమికి, భూజా అహ్మదు మెహిద్దీన్ అనే భూస్వామి పట్టా హక్కు పొందాడు. అప్పటినుండి యిప్పటివరకు మంచుగొండ మొదలగు గ్రామాలకు చెందిన రైతులు కౌలుదారులుగా ఈ భూమినిసాగు చేస్తున్నారు. యిందులో కొంత భూమి భూస్వామి అమ్ముకొన్నారు. మిగిలా భూమికి హైద్రాబాదు కౌలుదారీచట్టం ప్రకారం 1956 లో కౌలుదార్లకి ధృవపత్రములు యివ్వబడ్డాయి. కౌలదారీ ట్రిబ్యునల్ నిర్ణయించిన నష్టపరిహారం మూడు వాయిదాలు కౌలుదార్లు చెల్లించుటతో పాటు రెండు సంవత్సరముల శిస్తుకూడా చెల్లించారు. అట్టి భూములను, యీ సంవత్సరం గ్రామకరణం తన రికార్డులో పోరంబోకు భూములని వ్రాసినందున యెట్టి విచారణాలేకుండా 468 ఎకరముల 32 కుంటల భూమికి శిస్తుకు 7 రెట్లు చొప్పున రు. 701-94, లు తావాను విధించారు.

ఖమ్మంతాలూకా దిద్దెపూడి గ్రామంలో బందోబస్తుచేయు సందర్భంలో రైతులు తమకు అంచం ఇవ్వ నిరాకరించినారన్న కారణంగా అనాదినుండి రైతులు సాగుచేసుకుంటున్న పట్టాభూములలో కొన్ని నెంబర్లను బందోబస్తు ఉద్యోగులు బంచరాయి నెంబర్లుగా నమోదుచేసినందున, ఈ సంవత్సరం సుమారు 60 ఎకరములకుపైగా సాగుకుంటున్న 20 కుటుంబాల రైతులపై దాదాపు 1300 ల రూపాయలకుపైగా తావాను విధించటం జరిగింది.

మహదేవపురం గ్రామంలో హరిజనులు సాగుచేయని భూమిని గ్రామకరణం దురుద్దేశంతో సాగుచేశారనే రికార్డులో వ్రాసిన తక్షణం వారిపై తావాను వేయటం జరిగింది.

బంచరాయి పోరంబోకు

అన్ని గ్రామాలలో పోరంబోకు భూములు లేవు. వున్న గ్రామాలలో కొంత భాగం భూమి ఏనాడో భూస్వాముల ఆక్రమణలోనికి పోయింది. కొద్దిగొప్ప మిగిలివుంటే వ్యవసాయ కూలీలు పేద రైతులు గత 10 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నారు. అలాంటి భూములపై ఈ సంవత్సరం విధించిన తావాను చూస్తే ప్రభుత్వ విధానాన్ని ఏరకంగా అర్థం చేసుకోవాలో బోధపడదు.

ఉదాహరణకు, ఖమ్మం తాలూకాలో కొక్కిరేణి గ్రామంలో మచ్చా భద్రయ్య అనే రైతు సుమారు 10 సంవత్సరాలకు పైగా ఒక ఎకరం బంచరాయి భూమిని సాగుచేసుకుంటూ ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తున్నాడు. కాగా ఆ భూమికి పట్టా హక్కును కల్పించవలసినదిగా దరఖాస్తుకూడా పెట్టుకున్నాడు. దానిపై 2 సంవత్సరాల క్రితం భూమిశిస్తుకు 16 రెట్లు చొప్పున డబ్బుకడితే పట్టా చేస్తామని ప్రభుత్వం నోటీసుఇచ్చింది. ఒకేసారి అంతెత్తున్ని ఆ రైతు చెల్లించలేకపోయాడు. ఈ సంవత్సరం ఆ ఒక ఎకరంభూమికి రు. 75 లు తావాను విధించబడింది. దానిపై ఆ రైతు గతంలో నోటీసుయివ్వబడిన ప్రకారంభూమిశిస్తుకు 16 రెట్లుడబ్బు చెల్లించుతానని, తావాను రద్దు చేయమని కలెక్టరు దగ్గర చేసుకున్న అప్పీలు తిరస్కరింపబడి, తావాను నిర్బంధంగా వసూలు చేయుట జరిగింది.

గొబ్బురుగుర్తిగ్రామంలో 8 సంవత్సరాలకు పైగా, సాగుచేసుకుంటున్న గోరుల వీరప్ప అనే రైతుకు 7 ఎకరములకు రు 125 లు తావాను వేశారు.

వివిధరకముల భూములపై విచక్షణారహితంగా ఇలా విధించబడిన తావానులను జిల్లాలో ఎన్నింటినో పేర్కొనవచ్చు.

ఈ తావానులను రద్దుచేయవలసినదని, ఖమ్మంజిల్లా రైతుసంఘం జిల్లా కలెక్టరువద్దకు రాయబారం పెట్టినప్పుడు తనవద్ద అప్పీలు చేసుకున్న సందర్భంలో వాస్తవంగా రద్దుచేయవలసినవి రద్దుచేస్తానని, మీరతావాటి విషయంలో సానుభూతితో ఆలోచిస్తానని చెప్పారు. జిల్లా వ్యవసాయ కూలీసంఘం తరఫున రెవిన్యూమంత్రిగారివద్దకు రాయబారం వెళ్ళినవారికి ఏవిధమైన తావానులుకూడా భూమిశిస్తుకురెండు రెట్లకంటె ఎక్కువవసూలు చేయవద్దని తెలంగాణాలోని అందరు జిల్లాకలెక్టర్లకు ఆర్డర్లు పంపినామని రెవిన్యూమంత్రిగారు చెప్పారు.

కాని యింతవరకు జిల్లా కలెక్టరు వద్ద తావానులపై చేసుకున్న అప్పీళ్ళలో ప్రాజెక్టు గ్రామాలలోని కమ్మా ఏకాన్లా భూములకు మినహా ఏ ఒక్క అప్పీలుకుకూడా స్టే ఇవ్వకపోగా కనీసం విధించబడిన తావానులలో ఏ కొంత భాగం కూడా తగ్గింపు జరుగలేదు.

సహకార సంస్థల్లో అవినీతి, దుబారా

గుత్తి, జూలై 5

అనంతపురంజిల్లా, గుత్తితాలూకా పన్నేదొడ్డి గ్రామంలో రైతుసంఘ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగినది. సభలో గుత్తితాలూకా రైతుసంఘ కార్యదర్శి పాటిల్ హంపిరెడ్డి ప్రసంగిస్తూ, సహకార సంఘాలు, రైతులకు సక్రమముగా వినియోగపడడం లేదనీ, సకాలంలో అప్పులు యివ్వడంలేదనీ, ఇచ్చినవాటిని అకాలంలో వసూలు చేస్తారని విమర్శించారు. మొత్తంపై వడ్డీవ్యాపారివద్ద తెచ్చుకుంటే వడ్డీకంటె యెక్కువే అవుతున్నది. సూపర్ వేజర్లు, ప్రసిడెంట్లు కలసి చాలా సొసైటీల్లో దుబారా ఖర్చులు పెడుతూవున్నారనీ, ఉదాహరణకు ఓబాళపురం సొసైటీలో 100 కి 6 రూపాయలు ఖర్చుల క్రింద వసూలు చేస్తున్నారని అన్నారు. కొంతమంది మెంబర్లు, ప్రసిడెంట్లు ధనవంతులుగా వుండికూడా సంఘాలలో అప్పులు తీసుకుని వడ్డీవ్యాపారం చేస్తున్న ఉదంతాలను పేర్కొన్నారు.

రైతులు రైతు సంఘాలలోచేరి, యిలాంటి సహకార సంఘాలను సక్రమంగా నడుపుటకు పనిచేయాలని విజ్ఞప్తి చేసిన తరువాత గుత్తి ఎర్రగడి దళంవారు లుర్రకథ చెప్పారు.

వచ్చే ఆర్థిక్లలోనూ మన ఎగుమతులలో ఇంకా 50 శాతాన్ని మేరకు పెంచాలని కేంద్రప్రభుత్వం సంకల్పించింది.

భూసంస్కరణల తక్షణావశ్యకత

బద్దెవోలు సభలో వివరణ

నెల్లూరు, జూలై 5

నెల్లూరుతాలూకా బద్దెవోలులో ఈలన్న 3 వ తేదీ రాత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. 2000 మందికి పైగా ప్రజలు వచ్చారు.

జిల్లా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ జి. ఎ. పద్మనాభయ్యగారు మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి 11 సంవత్సరాలు అయినా సాధారణ రైతు, కూలీల జీవితంలో మార్పేమీ రాలేదన్నారు. పైపెచ్చు విదక్షణా రహితంగా అందరిపైనా పన్నులు పెంచి నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. అనాదిగా సాగుచేసుకుంటున్న జంబరుభూముల సాగుపై భరింపరాని పెనాల్టీలు వేస్తున్నారు. వారిని అన్యాయంగా తొలగించాం గ్రామ రాజకీయబాధితులకు (ధనికులకు మాత్రమే) ఇస్తున్నారు. ఈ నాడు పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా ప్రజాస్వామ్యం బలపడి నిరుద్యోగం, కరువునుండి పేదరైతు కూలీలను కాపాడాలన్నా భూసంస్కరణలు అవసరమని అందరూ గుర్తించారు. కాని భూస్వాములకు మద్దత్తుగా వుండే మనరాష్ట్ర ప్రభుత్వం భూసంస్కరణలు అమలుపెట్టడంలో ఆలస్యంచేస్తూ భూస్వాములు తమ భూములు అమ్ముకోడానికి, దొంగపంపకాలు చేసుకోడానికి అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు విషయమై ప్రస్తావించి యావదాంధ్ర జీవనానికి అతి ప్రాముఖ్యమైన ఈ ప్రాజెక్టును ప్రభుత్వం మొదటిదశలోనే పూర్తిచేయ దలచుకొన్నదని తెలియజేశారు. దీనివల్ల లక్షలాది ఎకరాలు సాగుకు రాకపోగా రైతాంగమంతా నిస్పృహ, నిరాశలకు లోనవుతున్నారు. ప్రాజెక్టును పరిపూర్తిచేయడమేగాక, విద్యుచ్ఛక్తిని పుష్కలంగా చేసుకొన్నప్పుడే ప్రాజెక్టు ఫలితాలు పూర్తిగా పొందగలుగుతాము. కనుపూరు కాలువ విషయమై గోపాలరెడ్డిగారు నూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవానికి వీలున్న దేమో చూస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుకు తెచ్చారు. ప్రతిదానికి ధనాభావాన్ని కారణంగా చూపుతున్నారు. కాని అనవసరంగా ఎంతోడబ్బు వృథా చేస్తున్నారని సోదాహరణంగా వివరించారు.

తదనంతరం పాలకొల్లు బాలికల దళంవారు పూన్లమ్మ, పల్నాటి యుద్ధం బుర్రకథలు చెప్పారు.

నెల్లూరు తాలూకాలో పార్టీ పునర్నిర్మాణం

నెల్లూరు, జూలై 5

నెల్లూరు తాలూకా బద్దెవోలు కమ్యూనిస్టుపార్టీ శాఖ సమావేశం నిన్న శ్రీ జి. వీరరాఘవయ్యగారి అధ్యక్షతను జరిగింది. జిల్లా కమిటీ సభ్యులు శ్రీ జి. వి. పద్మనాభయ్యగారు అమృతసర్ తీర్మానాలను గూర్చి వివరించారు. తరువాత పార్టీ శాఖకు శ్రీ మర్రి రామయ్యగారు కార్యదర్శిగా ఎకగ్రీవంగా ఎన్నికైనారు.

వెంకటనపాలెం పార్టీశాఖ సమావేశంశ్రీవాసిరెడ్డి వెంకటరెడ్డిగారిఅధ్యక్షతను జరిగింది. పార్టీశాఖకు కార్యదర్శిగా శ్రీ వాసిరెడ్డి కృష్ణారెడ్డిగారిని ఎన్నుకొన్నారు.

విజయనగరం రోడ్డుపనిలో జాప్యం

విజయనగరం, జూలై 5

విజయనగరం 25 వ వార్డులో రాజులవీధికి సిమ్మెంటు రోడ్డు వేయడం 1955 లోనే మంజూరు అయింది. కొంతపనిజరిగింది. కంట్రాక్టరునకు కొంత డబ్బుకూడ చెల్లించారు. పనిపూర్తిచేయడానికి కంట్రాక్టరు గత నవంబరులో రాయి, యిసుక తెచ్చి పద్ధతిలో వేయించాడు. కొన్ని యిండ్లముందున్న మెట్లను కూడ ఊడదీశారు. కాలువలు కట్టడానికి రోడ్డుకు ఇరుప్రక్కల 150 అడుగులు త్రవ్వారు. ఈ స్థాయిలో కంట్రాక్టరుకు సిమెంటు లభించక పోవడంవల్ల పని ఆగిపోయింది.

ప్రజల ఆందోళన ఫలితంగా రాజమండ్రిలోవున్న రీజినల్ ఇన్‌స్పెక్టరు జూన్ 27 వ తేదీని విచారణ జరిపి తగువులోనున్న రోడ్డును పరిశీలించారు. వాస్తుకాన్సిలకు, మరి కొంతమంది విచారణలో సాక్ష్యమిచ్చారు.

ఉమ్మడి చెర్వుకింద రైతుల వైముఖ్యం

గ్రామాధికారుల వైముఖ్యం

హైద్రాబాదు, జూలై 7

హైద్రాబాదు జిల్లా మేడిపలం తాలూకా గర్మపూరు గ్రామానికి చెందిన ఒక చెర్వు 10 చిన్నకుంటలు రెవిన్యూబోర్డువారి పుణ్యమా అని గ్రామాధికారుల స్వంత ఆస్తిగా దాఖలయింది. ఆ గ్రామ రైతులు ఇంతవరకు ప్రభుత్వానికి చెల్లిస్తున్న 4 వేల రూపాయల నీటి తీరువా గ్రామాధికారుల పాలు భుక్తమయింది.

ఈ చెర్వుల క్రింద 340 ఎకరాల పొలం సాగవుతూంది. ఈ చెర్వులు వాస్తవంగా ప్రభుత్వానివి. నీటి మరమ్మత్తులకై 84 సంవత్సరాల క్రితం హైద్రాబాదు ప్రభుత్వం గ్రామాధికారులకు 20 ఎకరాలు భూమిని దస్తు బందుపై ఇచ్చింది. కాని 56 ఇనాం రద్దు చట్టాన్ని అవకాశంగా తీసుకొని గ్రామాధికారులు రికార్డులు తారుమారు చేసి ఈ చెర్వులు తమ స్వంత ఆస్తి అని కూర్చున్నారు. కాని హైదరాబాదు జిల్లా కలెక్టరు వారి వాదనను అంగీకరించకుండా ఇవి ప్రభుత్వం చెర్వులని ఉత్తర్వు వేశాడు. దానిపై గ్రామాధికారులు చేసుకున్న అప్పీలు వైరెవెన్యూబోర్డుగ్రామాధికారుల పరంగా తీర్పిచ్చింది.

దీని ఫలితంగా చెర్వులక్రింద సాగవుతున్న భూములకు రైతులు చెల్లిస్తున్న రు. 4 వేల నీటిశిస్తు ఇకమీదటతమకు చెల్లించాలనీ, లేకపోతే భూములకు నీరు ఇవ్వమని గ్రామాధికారులు కూర్చున్నారు. ఇప్పుడు భూమిపైవున్న పైరు ఎండిపొయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

దీనిపై నేను కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ గంజి నాగేశ్వరరావు రెవిన్యూ కార్యదర్శిని కలుసుకొని రైతులకు న్యాయం కలిగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రికార్డులు చెప్పించి చూస్తానని కార్యదర్శి సమాధాన మిచ్చినట్లు తెలుస్తున్నది.

తొండంగి ధర్మాదాయ ఇనాం భూములు

హైద్రాబాద్, జూలై 7

శాసనసభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు ఈనెల 4 వ తేది రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని కలుసుకుని, పిఠాపురం ఎస్టేటుకు చెందిన తొండంగి "సత్యం ధర్మాదాయ ఇనాం" రైతుల తరఫున ఒక మెమోరాండం సమర్పించారు.

ఆ ధర్మాదాయ ఇనాం 500 ఎకరాలను తొండంగి రైతులు 35 సంవత్సరాల నుండి సాగుచేస్తూన్నారని, లోగడ చేయబడిన కౌలుదారీ చట్టం ప్రకారం ఆ రైతులను భూముల నుండి తొలగించకుండా సాగుచేసుకునే హక్కు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం బోర్డువారు నోటీసులు జారీచేసి ప్రభుత్వానికి చెల్లిస్తూ, భూములనుండి తొలగిపోవాలని రోజురోజుకి వత్తిడి చేస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వము వెంటనే కలగచేసుకొని కౌలుదారీ చట్టం ప్రకారం ఆ రైతుల తొలగింపును ఆపుచేసి శాశ్వతంగా సాగుచేసుకునే హక్కు ఇవ్వాలన్నారు.

ఆ భూముల సంగతి తనకు ఏమీ తెలియదని వెంటనే క్రిందినుండి రిపోర్టు తెప్పించుకుని ఈ సమస్యపై చర్యతీసుకుంటానని మంత్రి సమాధానం చెప్పారు.

లంక భూముల సమస్య

రాజోలు తాలూకా రామేశ్వరం, సఖినేటిపల్లి, మెడిచెర్లపాలెం, మూసపల్లి, ఆచంట, కొత్తపేట తాలూకా రావులపాలెం, ఆత్రేయపురం, రామచంద్రపురం తాలూకా కూళ్ళనివారు నరసాపుర గ్రామాల ఫీల్డు లేబర్ కోఆపరేటివ్ సొసైటీలు లంక భూములను గ్రాంటు చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి పంపుకున్న అర్జీలను శ్రీ నాగేశ్వరరావుగారు మంత్రికి సమర్పించారు. పైకి సొసైటీలు అర్జీలలో కోరిన లంక భూములను గ్రాంటు చేయవలసిందిగా కోరారు. 40% రేటును రద్దుచేసే విషయం కూడా మాట్లాడారు.

మంత్రిగారు సమాధానం చెపుతూ, 40% అదనపు రేటు విషయమై యీలోగానే తిరిగి ఆలోచించి ఒక నిర్ణయం చేస్తామని ఆ నిర్ణయాన్ని బట్టి ఈ అర్జీలు మంజూరు చేయడం ఆధారపడి వుంటుందని చెప్పారు.

విశ్వకర్మ పారిశ్రామికులసభ

సికింద్రాబాద్, జూలై 29

ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహాసభ అధ్యక్ష కార్యదర్శులకు సికింద్రాబాద్ విశ్వకర్మ ఇత్తడి, రాగి, పాత్ర సహకార సంఘంవారు చేసు సాయంకాలం బస్తీలోయున్న ఇత్తడి, రాగి కర్మాగారమందు చాలా ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన సభకు సహకార సంఘ సభ్యులేకాక రాయలసీమ ప్రాంతీయ విశ్వబ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు, సికింద్రాబాద్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు సమాజ శ్రేయోభిలాషులు విచ్చేసినారు.

మహాసభ అధ్యక్షులు శ్రీ యర్రోజు మాధవాచార్యులకు ప్రధాన కార్యదర్శి శ్రీ బ్ర. చెన్నాభక్తుల ధర్మలింగాచార్యులకు సహకారసంఘ కార్యదర్శియగు శ్రీ బ్ర. నారవరం విశ్వనాథయ్యగారు సన్మాన పత్రం సమర్పించారు. తరువాత సంఘ ఆర్థిక పరిస్థితులను సహకార సంఘ విక్రయశాల యెదుర్కొంటున్న సాధక బాధలను సహకారసంఘ ఉపాధ్యక్షులను శ్రీ బ్ర. సంగోజు అనంతాచార్యులు సమీక్షించారు.

ప్రాచీన కాలమునుండి నేటివరకు వంశ పారంపర్యముగా సంక్రమిస్తున్న శిల్పకళలను ప్రజా అవసరములకనుగుణముగా తీర్చిదిద్దుకొని వస్తువున్న విశ్వకర్మ శిల్పపారిశ్రామికుని స్థితి నేడు కడు దీనంగా ఉన్నదనీ, వీరివృత్తినైపుణ్యాన్ని ప్రభుత్వం ప్రోత్సహించి, పోషించడానికి తగు చర్యలు తీసుకోవాలనీ అన్నారు.

వర్తక గుమాస్తాల ఫెడరేషన్

విజయవాడ, జూలై 7

ఆంధ్రప్రదేశ్ వర్తక గుమాస్తాల ఫెడరేషన్ కార్యనిర్వాహకవర్గ సమావేశం జూన్ 29 వ తేదీన విజయవాడలో జరిగింది. శ్రీ వల్లూరి ఆంజనేయులుగారు అధ్యక్షత వహించారు.

యజమానులు, గుమస్తాల మధ్య ఏర్పడే తగవులను పరిష్కరించడానికై ప్రతిజిల్లాలోను యజమానులు, గుమస్తాల, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కార్మిక, స్థానిక స్వపరిపాలన శాఖలను ఒకే మంత్రి నిర్వహించకూడదని, హోంశాఖను నిర్వహించే కార్యదర్శి కింద కార్మికశాఖ వుండకూడదని అభిప్రాయం వెలిబుచ్చారు.

హైద్రాబాద్ ప్రాంతంలోవలె ఆంధ్రలోకూడా వాణిజ్య సంస్థలు తెరవడానికి, మూయడానికి వేళలు నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సర్వోదయ ఆర్టు థియేటర్స్ వార్షికోత్సవం

చెన్నూరు, జూలై 5

చెన్నూరుగ్రామంలో సర్వోదయ ఆర్టుథియేటర్స్‌వారి ప్రథమ వార్షికోత్సవం శ్రీ దూది కృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది.

రచయితలసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మొగిలి లీలామోహన్‌రావుగారు ఉపన్యసించారు.

సభానంతరం విచిత్ర వేషధారణ పోటీలు జరిగాయి. నెల్లూరు ఎన్. ఎన్. మాధవరావుగారు ఏకపాత్రాభినయం చేశారు. తదుపరి పై సమాజమువారు "నిరాశా ప్రొడక్షన్ నెం 1" నాటిక ప్రదర్శించారు. విచిత్ర వేషధారణ పోటీలలో సి. రామమూర్తి (చిచ్చగాడు పాత్ర)కు ప్రథమ బహుమతి, యల్. కమలాకర్, కె. వెంకటసుబ్బయ్య (కోయవాళ్ళ పాత్రల)గాన్లకు ద్వితీయ బహుమతి యివ్వబడింది.

శ్రీ సి. వి. శేషయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

సభలు సమావేశాలు

ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈనెల 12 వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మంపార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

లేఖలు

సముద్ర ప్రాంతీయ ప్రజల బిబ్బందులు

మహాశయా,

నర్సాపురం తాలూకాలోని వేమలకీవి, తూర్పుతాళ్ళ, కుమ్మర ఫుర్లపాలెం, పేరుపాలెం, మంత్యాల పల్లి, లింగవజోయినపేట్ల గ్రామాలు సముద్రతీరానికి చేరువున్నవి. ఇక్కడి ప్రజలకు ఈ గ్రామాలలోని కొబ్బరి, సర్వి తోటలే జీవనాధారం. ఈ మధ్య వీచిన తీవ్రమైన వడగాల్పులకు కొబ్బరి, సర్వి తోటలు సగం దాకా చచ్చిపోయినవి. 1949 లో తుపానువల్లకూడా సంభవించనంతటి విపరీతనష్టం ఈ వడగాల్పులవలన సంభవించింది.

గత సంవత్సరం వర్షాభావానికి తోడు ఈ సంవత్సరం విపరీతమైన వడగాల్పులకు కొబ్బరి, సర్వి తోటలకు మరీ నష్టం సంభవించింది. ఇప్పటికికూడా ఈ ప్రాంతంలో సరి అయిన వర్షాలు కురువలేదు. ఈనష్టం నుండి 4, 5 సంవత్సరాలకు గాని ఇచ్చటి రైతులు కోలుకోలేరు. ఈ ప్రాంతానికి నీటివనరులు అసలే లేవు. వర్షపునీరే ఆధారం. ఈ పరిస్థితులన్నీ గతనెలలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు మొగల్తూరు వచ్చినప్పుడు విన్నవించుకొన్నాము.

కాబట్టి పై గ్రామాలకు భూమి పన్ను, ఈ సంవత్సరం కొత్తగా విధించిన వాణిజ్య పంటల పన్ను మినహాయిస్తూ వెంటనే ఆర్డరు జారీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అంబే రాఘవరావు,
కమ్మరిపుర్లపాలెం.

గుమస్తాల సెలెక్షన్‌లో అన్యాయాలు

జిల్లా ఎంప్లాయిమెంటుఎక్స్ఛేంజి ఆఫీసు గుంటూరునుండి మార్చురు గుమస్తాకి టెంపరరీ పోస్టులలోనియిరువదిమంది పంపియున్నారు. ఆ సెలెక్షనులో కోఆపరేటివ్ డిపార్టుమెంటులో అనుభవముగాని, విద్యార్హతగాని, మాధ్యమిక పరీక్షగాని మాడకుండా సిఫారసులకు ప్రాధాన్యమిచ్చి సెలెక్షనులో అండలేనివారికి నిరుత్సాహము కలిగించియున్నారు. కావున యికనైనా యిట్టి అక్రమములకు కావీయక విద్యార్హతలు, అనుభవములను గుర్తించి న్యాయము కలిగేటట్లు ప్రభుత్వము చేస్తుందని ఆశిస్తున్నాను.

చిట్టా బాలారెడ్డి.

కోర్టుఫీజు ఆర్టు సవరణ

పేదలకు పుచిత న్యాయ సహాయం మెంపరించవలెనని కొందరు ప్రజాప్రతినిధులు కోరుచున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తుందని అంటున్నారు. ఉచితంగా న్యాయసహాయం చేయడం మాట కేవుడెరుగునుగాని ఇతర రాష్ట్రములలోవలెనో లేక యిదివరకున్న పద్ధతి మాదిరిగానో రాష్ట్రప్రభుత్వం కోర్టుఫీజు తగ్గించి ఆర్టు సవరించిన యెడల పేదలకు కొంత సహాయం చేసినవారవుతారు.

సి. హెచ్. రాఘవులు,
మార్కాపురం.

జామ్-బక్

పాదముల వాపు నొప్పిని శమనపర్చి నివారించును

కాళ్లవాపులు, వ్రణములు, కమురుపుండు, కాలిపుండ్లు విషగాయములు, జామ్-బక్ గొప్ప వర్మ అయింట్‌మెంటుతో త్వరలో మానును. జామ్-బక్ చర్మరంధ్రాలోకి పోయి, గుణమిచ్చే ఔషధము దీనిలో ఇంకి క్రొవ్వులు మూలెలు దేవిగ్యారంటీ చేయబడినవి.

చర్మ వ్యాధి నివారణకు, చర్మ సౌందర్యమునకు, ఒక్కటే జామ్-బక్ తగులగానే ఔషధ క్రీమును వాడితుండి.

Zam-Buk
జామ్-బక్
మూలికా బామ్
మరియు
ఔషధ క్రీమ్

ఇది మంచు

తమిళ భాషా సమస్యపై లంక ప్రభుత్వ విధానం

ప్రధాని బండారు నాయకే ప్రసంగం

కొలంబో, జూలై 8

సింహళంలో నేడు ప్రధాన సమస్యయైన భాషాసమస్య తక్షణ పరిష్కారానికి తమిళ-సింహళ భాషలమధ్య సమాన ప్రతిపత్తిని అంగీకరించడమనే సమస్యే లేదని సింహళ ప్రధాని సొలోమాన్ బండారునాయకే తమ పార్లమెంటు ప్రసంగంలో ఖచ్చితంగా చెప్పారు.

గతవారం పార్లమెంటులో జరిగిన ప్రసంగ పాఠాన్ని నేడిక్కడ పత్రికలవారికి విడుదల చేశారు.

"రెండుభాషలకూ సమానహోదా ఔన్నత్యాన్ని ప్రాప్తింపచేయడం అంటే దేశంలో మరింత గందరగోళానికే దారి తీస్తుంది"ని ప్రధాని పత్రికా విలేకరులకు ఆయన సమాధానంగా చెప్పారు.

దేశంలోని మొత్తం జనాభాలో సింహళీయులు 68 శాతం వున్నారు. కాబట్టి సింహళ భాషే అధికార భాషగా వుండాలనేది అధిక సంఖ్యాకులు అంగీకరిస్తున్నారు. అయితే తమిళ భాషాభివృద్ధికిగాని, తమిళ ప్రజల సంస్కృతికిగానీ విఘాతం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండారు నాయకే చెప్పారు.

'ఫెడరల్ పార్టీతో ఒప్పందం'

1956 జూలైలో "అతి ఘాందస పార్టీ" అని చెప్పబడే ఫెడరల్ పార్టీతో తానొక ఒప్పందాన్ని కుదుర్చుకున్నానని, తమిళభాషకు సముచిత స్థానం లభిస్తుందనికూడా ఆ ఒప్పందంలో ఒక అంశంగా వుందని, దీనిని ఫెడరల్ పార్టీ అంగీకరించడం కూడా జరిగిందని బండారునాయకే తెలియజేశారు.

ప్రాంతీయ సమితులు ఏర్పడడం ద్వారా ప్రభుత్వం తలపెట్టిన పాలనా వ్యవహారాల వికేంద్రీకరణపథకంతో పాటే తక్షణమే తమిళ భాషా సమస్యనుకూడా పరిష్కరించాలని లోగడ ఫెడరల్ పార్టీ పట్టుబట్టి యుండకపోతే దేశంలో తమిళ భాషకు సంబంధించి కలగబోయే క్రికీడు సముచిత స్థానం లభించి యుండేదని అన్నారు.

ఎంతేకనంటే ఆనాడు ప్రభుత్వం తలపెట్టిన ప్రాంతీయ సమితుల బిల్లు చాల క్లిష్టమైనది. ఫెడరల్ పార్టీవారు దేశంలో అనేక రకాల గందరగోళాన్ని లేపి తనతో కుదుర్చుకున్న ఒప్పందానికి "తాలమోసం" పట్టించారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏది మంచిది, నీతిసత్యమైనదన్న అనిపించుకుంటుందో దాన్ని తమలు జరుపడానికి మాత్రం తెగువకలదని కూడా ఆయన చెప్పారు.

తమిళ నాయకుల కోర్కెలు

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చేకరకూ అప్పుడప్పుడూ తమిళ నాయకులంతా, తమకు సంబంధించిన ప్రాతినిధ్య సమస్యను లేవనెత్తుతూనే వున్నారని, యింతకూ నేడు దేశంలో అసంతృప్తి జ్వాలలు ఏర్పడ్డానికి ఆ నాయకులు లేవనెత్తిన "తమిళుల ప్రాతినిధ్య సమస్యే" బీజావ్యాపకం కలిగించిందని చెప్పాలి."

ఇటీవల కల్లోలాలకు వెనకాల ఫెడరల్ పార్టీవారు, సింహళీయుల్లోని అతివాదులే కారకులనీ, దేశంలో ఏదో ఒక గందరగోళాన్ని లేపితేగాని తమపార్టీ పట్టుకడవ కనుకొన్న పార్టీలవారి పాత్ర కూడా వుందని బండారునాయకే చెప్పారు.

అమ్మకానికి వుంది

ఆబోతుకి పనికివచ్చే అన్ని జాతులుగల మొదటిరకపు ఎల్లకోడెదూడ అమ్మకానికి వుంది.

వివరాలకు: ఈదర కోటయ్య, బ్రాంచ్ మేనేజర్, తెనాలి.

అమ్మకమునకు

కాయల్ ఎక్స్‌ప్రెస్సు మోటారు సైకిలు 1946 మోడల్-3.5 హార్సుపవర్. మంచి కండిషన్‌లోనున్నది. వివరములకు: డా॥ కె. యస్. సచ్చిదానందరావు, ట్రంక్‌రోడ్, కావలి - నెల్లూరుజిల్లా.

పాత్రికేయుని విజయం

మద్రాసు హైకోర్టుతీర్పు

మద్రాసు, జూలై 9

"ఆంధ్రపత్రిక" యజమానులు మద్రాసు హైకోర్టులో పెట్టుకున్న దరఖాస్తును న్యాయమూర్తి సి. రాజగోపాలన్‌గారు ఈరోజు కొట్టివేస్తూ తీర్పు చెప్పారు.

"ఆంధ్రపత్రిక" కార్యాలయంలో సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్న శ్రీ ఎమ్. ఎస్. శర్మగారిని యజమానులు ఉద్యోగం నుంచి బర్తరఫు చేశారు. దానిపై శ్రీ శర్మగారు మద్రాసు పారిశ్రామిక న్యాయస్థానంలో దరఖాస్తుపెట్టుకోగా, తిరిగి ఉద్యోగం యివ్వాలనీ, బర్తరఫుచేసి నప్పటినుంచీ జీతంకూడా ఇవ్వాలనీ పారిశ్రామిక న్యాయస్థానం వారు తీర్పు చెప్పారు.

దానిపై పారిశ్రామిక న్యాయస్థానం తీర్పును రద్దుచేయాలని "ఆంధ్ర పత్రిక" యజమానులు హైకోర్టులో దరఖాస్తుపెట్టుకొన్నారు. దాన్ని హైకోర్టు న్యాయమూర్తి ఈరోజు కొట్టివేశారు.

ప్రతివాదికి కోర్టు ఖర్చులనుకూడా వాది యివ్వాలని తీర్పులో పేర్కొన్నారు.

తెనాలి మున్సిపల్ ఉపఎన్నికల రద్దు

రాష్ట్ర శాసనసభలో వాగ్వివాదం

హైదరాబాద్, జూలై 8

తెనాలి మున్సిపాలిటీని రద్దుచేసే సమస్యపై ప్రభుత్వం ఏ నాడో నిర్ణయించిందని, ఈ విషయంలో మున్సిపాలిటీకి నోటీసు కూడా యివ్వడం జరిగిందని, యింక మున్సిపాలిటీకి ఉపఎన్నికలు జరుపడమనే సమస్యే లేదని పోలిటికల్ వ్యవహారాల మంత్రి శ్రీ రత్నసభాపతి వేసిన అవ్యవధి ప్రశ్నకు సమాధానంగా స్థానిక సంస్థలమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు చెప్పారు.

ఒకవైపున ఉపఎన్నికలు నిలుపుచేస్తూ, అందుకు గల కారణాన్ని వివరించమని నోటీసు పంపుతూ మరోవైపున ఉపఎన్నికలు జరుపడం అంటూ లోగడ ఆర్డర్లు ఎందుకు జారీచేయాల్సి వచ్చిందన్న ప్రశ్నకు మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేక పోయారు.

తెనాలి మున్సిపాలిటీకి ఉపఎన్నికలు జరగాలన్న ఆర్డర్లు వచ్చినపుడు, అనేకమంది నామినేషన్లుకూడా ఆమోదించబడ్డాయని, ఆ తర్వాత వెంటనే ఉపఎన్నికల్ని నిలుపుచేయడం చూస్తే దీనివెనుక ఏదో కొంత భాగోతం వున్నట్లు కన్పడుతూందని ఒక కాంగ్రెసు సభ్యుడు విమర్శించాడు.

కొన్ని కారణాంతరాలవల్ల ఉపఎన్నికల్ని నిలిపివేయాల్సి వచ్చిందని మంత్రి సమాధాన మిచ్చారు.

పిమ్మట ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు లేచి యిలా అన్నారు: మంత్రిగారి సమాధానాలు సంతృప్తికరంగాలేవు. ఈ విషయమై అరగంట చర్చ జరపాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు జోక్యం కల్పించుకొని ఈ విషయమై ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం తగినంత సమాచారంలేదని చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీపై చాకో ఉక్రోషం

తిరువనంతపురం, జూలై 8

కేరళ శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడు శ్రీ పి. టి. చాకో నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో కమ్యూనిస్టుపార్టీపై ఉక్రోషం కలిబుచ్చుతూ ఇలా చెప్పారు.

కమ్యూనిస్టులను వేరు చేసి, ఆ తర్వాత కమ్యూనిస్టుపార్టీని ప్రజాతంత్ర పద్ధతుల ద్వారా నిర్మూలించటానికి మేము సంకల్పించాం. అందుకు సందేహంలేదు.

కేరళలో కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యం అనే ముసుగు క్రింద పదునెక్కిన పులిగోళ్ళను ధరించి, సమయం కోసం వేచివున్నారు. అంతేకాని, వారు తమ పులిగోళ్ళను విసర్జించలేదు.

కేరళలోని రాజకీయ పరిస్థితి ఆనాటి కానాడు విమర్శిస్తోంది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వమూ గుర్తించాలి.

రాజ్యాంగానికి బద్ధులై ప్రవర్తిస్తున్నట్టు నటిస్తున్న కమ్యూనిస్టులు వాస్తవానికి రాజ్యాంగాన్ని మూలద్రోయాలని చూస్తున్నారు.

కమ్యూనిస్టు పెత్తందారీ తనానికి కేరళలోని ప్రతిపక్షాలన్నీ నోరు మూసుకొని ఆమోదించాలనీ, లేకపోతే అంతర్యుద్ధం తప్పదనీ శ్రీ పంబూద్రిపాడ్ చెదరించారు. శ్రీ పంబూద్రిపాడ్ చేసిన ప్రసంగం లాల ప్రమాదకరమైనదని కేంద్ర ప్రభుత్వం గమనించాలి.

ప్రజాస్వామిక పద్ధతులద్వారా ప్రభుత్వాన్ని మార్చటానికి అవకాశం ఇవ్వకపోతే, దానినుంచి నవాజంగా ఉత్పన్నమయ్యే పరిణామాలు పర్యవసానాలు ఎలా వుండగలవో చేరే వివరించి చెప్పవలసిన అగత్యం లేదు.

కేరళరాష్ట్రం ఉపఎన్నికన్యాయంగా జరగలేదు. అనేకమంది దొంగఓట్లను వేశారు. అందుకనే కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందాడు. లేకపోతే కాంగ్రెసుఅభ్యర్థి తప్పక నెగ్గివుండేవాడు.

దొంగ ఓట్లను చేర్చించే కార్యక్రమం పెద్ద ఎత్తున సాగింది. ఇతర నియోజకవర్గాలలో కూడా ఇలాంటివే జరిగింది. అందువేత ప్రస్తుతం కేరళలోవున్న ప్రభుత్వం ఆధ్వర్యాన ఎన్నికలు స్వేచ్ఛగా జరగకలవన్న ఆశ అంతగాలేదు. ఇలాంటి పరిస్థితులలో ప్రతి పక్షాలమందున్న మార్గాంతరం ఏమిటి?

ప్రతి ఓటరు ఫొటోవైన ఎన్నికల అధికారుల సంతకాలు చేసి, ఓటరు లందరికీ పంచి పెట్టాలి. ఓటింగు సమయంలో ప్రతి ఓటరుతన ఫొటోను చూపించాలి. ఇది కొంత వరకు వ్యయప్రయాసలతో కూడినదైనప్పటికీ, ఈపద్ధతినిప్రవేశపెట్టటం అత్యవసరం" అని శ్రీచాకో అన్నారు.

11 చెర్వులకుగండ్లు

ఖమ్మం, జూలై 8

ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు పడిన ఫలితంగా ఇంతవరకు జిల్లా మొత్తంమీద 11 చెరువులకు గండ్లు పడ్డాయి. గండ్లు పడిన చెరువు లన్నింటిలోకి గొర్రవరం చెరువు పెద్దది. ఈచెరువే లక్ష రూపాయలు పెట్టి ఈ చెరువు మరమ్మతులు పూర్తిచేశారు. ఖమ్మం జిల్లాలోని చెరువులన్నీ నీటితోనిండి, అలలతో ఓలలాడుతున్నాయి.

ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాలు:

పొగాకుపై కొనుగోలు పన్ను మినహాయింపు

వ్యవసాయ శాఖామంత్రి వెల్లడి

హైదరాబాద్, జూలై 8

పొగాకుపై 1957 డిసెంబరు 14 నుండి కొనుగోలు పన్ను మినహాయించామని వ్యవసాయశాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు శాసనసభలో సమాధానం ఇచ్చారు.

ఆ తేదీ లగాయతు కేంద్రం ఎగుమతులు పన్ను అదనంగా వేసినందువల్ల తాము ఈ విధంగా మినహాయించామని మంత్రి అన్నారు.

విద్యుచ్ఛక్తి ప్రమాదంలో మరణం

మూడ్‌ఖండ్ ప్రాజెక్టులో ఒక వ్యక్తి విద్యుచ్ఛక్తి ప్రమాదం వల్ల మరణించాడనీ, మృతుని కుటుంబానికి నష్టపరిహారంచెల్లించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీఇరిగేషన్, విద్యుత్ శాఖా మంత్రి శ్రీ బి. నరసింగరావుగారు శ్రీ స్వర్ణవేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

పరద నిరోధక పథకాలు

ఆంధ్రలోని పరదనిరోధక పథకాలకు కేంద్రప్రభుత్వం రు. 63.25 లక్షలు యిచ్చిందని మంత్రి శ్రీ డి. వి. నరసింగరావుగారు తెలిపారు.

చేనేతపరిశ్రమకు సహాయం

పెన్సునిధినుండి చేనేత పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 1956-57 లో రు. 86.84 లక్షలు 1957-58 లో 64.48 లక్షలు గ్రాంటుగాను, అప్పుగాను ఆంధ్రకు మంజూరు చేసిందని చిన్న పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారు శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

షెడ్యూల్డు తరగతులకు, జాతులకు ఉద్యోగాలు

షెడ్యూల్డు తరగతులకు, జాతులకు సంబంధించిన అభ్యర్థులను, వారు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిస్టరు చేసుకోనవసరం లేకుండానే ఉద్యోగాలలోకి తీసుకోవచ్చునని ఆయా అధికారులకు ఉత్తర్వులు పంపినట్లుగా కార్మిక శాఖామంత్రి శ్రీ సంజీవయ్యగారు శ్రీమతి వాణీ రమణరావు (శాం) అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

చైనాలో రాగి గనులు

కోటి టన్నుల రాగి ఉన్నట్లు అంచనా

పెకింగ్, జూలై 8

తూర్పు చైనాలోని షికియాంగ్ రాష్ట్రంలో కోటిటన్నుల రాగి ఖనిజం గల గనులు బయటపడ్డాయి. ఆప్రాంతంలో ప్రస్తుతందర్యాప్ సాగిస్తున్నభూగర్భ శాస్త్రజ్ఞులు ఈవార్తను తంతిద్వారా చైనా అధ్యక్షుడు మావోసేటుంగుకు ఈరోజు తెలియజేశారు.

ప్రపంచంలోగల పెద్ద రాగి గనులలో ఈ గనులను చేర్చవచ్చునని "పెకింగ్ ఈవెనింగ్ న్యూస్" పత్రిక ప్రకటించింది.

శ్రీకాకుళంలో రెవెన్యూ సిబ్బందికి ఉద్వాసన

శాసన సభలో ప్రస్తావన

హైదరాబాద్, జూలై 7

శ్రీకాకుళం జిల్లాలోని మూడూలు రెవెన్యూ సిబ్బందితో ఎస్టేటు రెవెన్యూ సిబ్బంది శాఖను విలీనం చేయడంలో అనేకమంది ఉద్యోగులకు ఉద్వాసన జరిగిందని, ఈ పరిస్థితిని గూర్చి చర్చించాలంటూ శ్రీ పి.ఎస్. అప్పారావు (స్వతంత్ర) గారు తెచ్చినవాయిదా తీర్మానాన్ని శాసనసభ స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు నిరాకరించారు.

రెవెన్యూ సిబ్బందిశాఖల విలీనం వల్ల డిప్యూటీ కలెక్టర్, 26 మంది తాసీల్దార్లు, 50 మంది గుమస్తాలు, అనేకమంది బంట్రోతులూ రిట్రెంచ్ చేయబడ్డారు.

ఈ విషయం అంతఅత్యవసర ప్రజా సమస్య కాదు కాబట్టి, ఈ తీర్మానాన్ని నిరాకరించానని స్పీకర్ అన్నారు.

సోషలిస్టుపార్టీ రద్దు సమస్య

సోషలిస్టుపార్టీని రద్దు చేయడాన్ని గూర్చి తనకేమీ అధికారపూర్వకంగా సమాచారం అందలేదని సోషలిస్టుపార్టీ, సభ్యుడు శ్రీ బి. రామిరెడ్డిగారడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ కాళేశ్వరరావుగారు చెప్పారు.

శ్రీ బి. రామకృష్ణరాజుగారి నాయకత్వానవున్న సోషలిస్టుపార్టీకి రాష్ట్ర శాసనసభలోవున్న బలం 18 మంది అన్న విషయం పాఠకులకు విదితమే.

సంగీత నాటక ఎకాడమీ వారి గౌరవ వేతనాలు

హైదరాబాదు జూలై 7

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీవారు 1958 జూలై నుండి 1959 మార్చి వరకు ప్రస్తుతానికి నెలకు రు. 25/- చొప్పున ఈ క్రింది కళాకారులకు ఎలవెన్సులు ఇవ్వడానికి నిర్ణయించింది. వారుల పేర్లు యివి.

(1) శ్రీ వాజపేయాజుల సుబ్బయ్య భాగవతార్ గుంటూరు (2) శ్రీ కడియాల రత్నయ్య గుంటూరు, నటుడు (3) శ్రీ కాకుమాను నాగభూషణం, తెనాలి, నటుడు (4) శ్రీ వారణాసి భద్రాద్రి, పిఠాపురం నటుడు (5) శ్రీ పిప్పళ్ల రామకృష్ణరావు మొగలితుర్రు నటుడు (6) శ్రీ కృత్తివెంటి సుబ్బారావు, ఏలూరు, నటుడు (7) శ్రీ పసుపులేటి అంజయ్య ఏలూరు, నటుడు (8) శ్రీ రావిపూడి నాగులు సంగడిగుంట, నాగస్వర విద్వాన్, (9) విద్వాన్ కందా రాఘవయ్య, తెనాలి సంగీత విద్వాంసుడు (10) శ్రీ బాబూరావు, హైదరాబాద్ సితార్ విద్వాన్.

మైసూరు బొంబాయి పరిహద్దు తగాదాలను గురించి ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులూ చర్చలు జరుపుతున్నారు.

హైద్రాబాద్ హోటల్ కార్మిక వివాదం

మంత్రికి వినతిపత్రం

హైద్రాబాద్, జూలై 9

హైద్రాబాద్‌లోని కాజమహల్ గ్రూపులోని ఆరు హోటళ్ళలో పాపు గుమస్తాల చట్టాన్ని అమలు జేయడంలేదని లేబర్ ఇన్‌స్పెక్టర్లు ఎన్ని సార్లు హెచ్చరించినా హోటల్ యజమానులు తమ వైఖరి మార్చుకోలేదనీ హైద్రాబాద్ హోటల్ కాంగార్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ సలాంపాషాదీ నేడు కార్మిక శాఖామంత్రి శ్రీ సంజీవయ్యగారికి నేడు ఒక మెమొరాండం సమర్పించారు. హోటల్ కార్మికులు తమ వృత్తి సంఘంలో చేరాలనే కక్షతో కార్మికులపై నిర్బంధ విధానం ప్రారంభించారనీ మెమొరాండంలో తెలియజేశారు.

మేడినోత్సవం ఉత్సవాలలో పాల్గొనడానికి యజమానుల అనుమతి పొందకుండా ఇటీవలనే ఆరోజు సాయంత్రం యజమానులు ఎట్టి కారణం చెప్పకుండా ఆ మరుసటి రోజున సుందర్ అనే కార్మికుని తీసివేశారనీ, ఆరోజు రాత్రి హోటల్ పనివారి కెవరికీ భోజనాలు ఉంచలేదని తెలిపారు. బోర్డింగ్ సెక్షన్‌లో పనివారు చట్టరీత్యా రోజుకి 12 గంటలు మాత్రమే పనిచేయుటలని ఉన్నప్పటికీ వారితో దాదాపు 17 గంటలు పని చేయిస్తున్నారనీ, పనివారిని ఒక హోటల్‌నుండి మరొక హోటల్‌కు నిరంతరం బదిలీచేయడం ప్రారంభించారనీ ఆవిధంగా కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారనీ తెలిపారు. అంతేకాక కార్మికులను బెదిరించడానికి ఒక్కొక్క కార్మికుని ఆఫీసులోకి పిలిచి గూండాలను ఎదుట పెట్టి సంఘ కార్యకలాపాలు మానకపోతే తన్నిస్తామని అన్నారు.

ఈ కారణాల తలన హోటల్ కార్మిక సంఘం ఈ హోటళ్ళ కద్ద పికెటింగ్ ప్రారంభించందనీ, కాని ఆ తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు శ్రీ సుధేంద్రజీ జోక్యం చేసుకున్నందున అంతకంటే తొలగించిన 11 మంది కార్మికులను తిరిగి పనిలో పెట్టుకోడానికి యజమానులు అంగీకరించారని తెలిపారు. కాని యజమానులు ఈ మాటను నిలబెట్టుకోలేదనీ, లేబర్ ఆఫీసరు ఎదుట జరిగిన ఉభయపక్షాల ప్రతినిధుల సంభాషణలు కూడా విఫలమయ్యాయనీ తెలిపారు.

అందుచేత కార్మికమంత్రి ఈ వివాదంలో స్వయంగా జోక్యం కలుగజేసుకొని కార్మికులకు న్యాయం కల్గించాలని కోరారు. తొలగించినవారిని తిరిగి పనిలో పెట్టుకొనేటట్లు, పాపుగుమాస్తాల చట్టం అమలుజేసేటట్లు చేయాలని కోరారు.

నాగపూరులో తిరిగి పేరిటీపాలను కలిగించాలని బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు నాగపూర్ ఎలక్ట్రిక్ కంపెనీకి ఉత్తర్వు చేశారు

గార్ల ఆస్పత్రిలో మంచాల సమస్య

గార్ల ప్రభుత్వ ఆస్పత్రిలో మంచాల సంఖ్యను హెచ్చించే విషయమై ఎట్టి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు. (వి. వి.)

కావలెను

తెలంగాణములో ప్రభుత్వ స్కీములపై ఉద్యోగమునకు లెక్కలు, పైన్సు గ్రాడ్యుయేట్లు కావలెను. వెంటనే విజయవాడ రామగోపాల్ పత్రములో శ్రీ వి. ఎ. పి. శాస్త్రి B. A., B. Ed. గారిని కలిసికొనవలయును.

అమ్మకమునకు చెరకు విత్తనం

గత ఆగస్టు నెలలో కాటంబిడి మంచి స్థితిలోనున్న చెరకు విత్తనం అమ్మకమునకు మూడ్డ లభించును.

మల్లెల పద్మశాలరావు, ఇబ్రహీంపట్నం, విజయవాడ కా॥

ఉయ్యాల తొట్టిలో ప్రశాంతము

ఎల్లప్పుడు ఒక పీపా బర్గాయిన్స్ డ్రైవ్ మిక్చర్ నిండుగా వుంచుకోండి. వాయువు, వొప్పు, కడుపు మంట, అమ్లాధిక్యత వగైరాలుండి అది వెంటనే తుడుచు కలుగజేయును/ అది నిరపాయమైనది. అమోఘంగా గుణమిచ్చును.

బర్గాయిన్స్ డ్రైవ్ మిక్చర్

ఇండియాలో తయారుచేసేవారు:
బర్గాయిన్ బర్‌బిడ్జెస్ అండ్ కో (ఇండియా)
25, దలాల్ స్ట్రీట్, బొంబాయి—1.

తస్త్రీ బ్యాటర్లు:
యస్. చిమన్‌లాల్ అండ్ కో.
ప్రిన్సెస్‌స్ట్రీట్, బొంబాయి - 2

కాలవనీటి తగాదా

పాక్‌ప్రధాని నూన్ ప్రకటన

లాహోర్, జూలై 7

భారతదేశానికీ, తమకూ గల కాలవ నీటి తగాదాలో కీడించి మేలెంచడానికి పాకిస్తాన్ సిద్ధంగా వుండాలనీ, ఏఅవాంతరాలు ఏర్పడినా వాటిని ఎదుర్కొనడానికి ధీటుగా కొన్ని ఆచరణయోగ్యమైన చర్యలు తీసుకోవాలనీ పాక్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్ నేడు ప్రకటించారు.

నీటి నష్టాన్ని పూడ్చడంకోసం ప్రభుత్వం నిలవ ఏర్పాట్లు చేయడానికి నిశ్చయించిందని ఆయన పేర్కొన్నారు.

భారతదేశ ప్రమేయం లేకుండా స్వతంత్ర నీటివనరులను సమకూర్చుకోవాలని మాజీ ప్రధాని చౌధరీ మహమ్మదలీ చేసిన ప్రకటనను నూన్ ఖండించారు. మహమ్మదలీ ప్రకటన ఆచరణసాధ్యం కాదని ఆయనన్నారు.

హైదరాబాద్, జూలై 8

సింగరేణి బొగ్గుగనులలో 1958 జూన్ నెలలో మొత్తం 1,68,829 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. నిరుటి సంవత్సరం యిదే నెలలో జరిగిన ఉత్పత్తి 1,47,518 టన్నులు.

1958 సంవత్సరం మొదటి ఆరు మాసాలలోను నిరుటి సంవత్సరం మొదటి ఆరుమాసాలకన్నా దాదాపు 2 లక్షల టన్నుల బొగ్గు అధికంగా ఉత్పత్తి అయింది.



సంపాదకవర్గం: కొండూరు వీరనరసింహారావు (అధ్యక్షులు); కాళ్లకూరి శివారెడ్డి, ఏలూరి బంగారుమూర్తి - ఎడిటర్, న్యూస్; & పబ్లిషర్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరఫున కాళ్లకూరి శివారెడ్డి, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.